Reg. No. 1118. విడిపత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol. 30. Andhra Patrika Madras, Saturday, 29-5-43 No. 49

జిన్నా కోరేది ఏమి?

లీగునాయకుని ప్రకటనపై విమర్శలు

బొంబాయి, మే 28:— రకరకాలవిధాలా జిన్నాగారిప్రకటనపై యీక్రింది విమర్శ గావించుచున్నారు:

ఒక సంవత్సరంనుండి భారతదేశంలోని నాజ్యాంగస్థులంతా జిన్నాగారు కాంగ్రెసువారితో యీవిధంగా అటను అడుగుతున్నారు. దేశంలో ముస్లిములుగాని తనకు యేర్పడిన పలుకుబడిని స్థిరపరచుకోడానికి జిన్నాగారు పడరాని పాట్లు పడుచున్నారు. దేశానికి స్వాతంత్ర్యం లభించకపోతే తన పాకిస్తాను స్కీము పృగుగృష్టమనే అవుతుందని తనకు తెలిసివున్నికూడా భారత స్వాతంత్ర్యానికి ప్రతికూలంగా పనిచేయడానికికూడా జిన్నాగారు వెనదీయడంలేదు.

చెన్నపురాకటి చేనేదొరకటి

పాంథిక సమస్యను పరిష్కరించవలెనని కోరుకున్నవారి గాంధిమహాత్ముడు తనకొక వుత్తరమును వ్రాస్తేచాలు అటువంటి అవకాశమును తా నింతమాత్రమూ వదలుకొనను అని యీ మధ్యజరిగిన భారత ముస్లింలీగు సభలో జిన్నాగారు చెప్పారు. గాంధిగారి తన కటువంటి వుత్తరమును వ్రాస్తే అది తన కందకుండా చేయడానికి దొరలెనంవారి సహాయం చేయగలరా? అని కూడా ఆ సభలో జిన్నాగారు ప్రగల్భాలు పలికారు.

జిన్నాగారు వరిహాసపాత్రులు కాలేదా?

జిన్నాగారు కోరినప్రకారం గాంధిమహాత్ముడు జిన్నాగారి కొక వుత్తరం వ్రాసి రాజప్రతినిధికి పంపారు. దీన్ని జిన్నాగారికి పంపవలసిందని కోరారు. రాజప్రతినిధి దానిని జిన్నాగారికి పంపలేదు. ఇప్పుడు బ్రిటనుదొరతనంవారు జిన్నాగారి చెవరింపులను అతి నికృష్టంగా తిరస్కరించలేదా? బ్రిటనదొరతనంవారు జిన్నాగారిని నమబాట్లక పాలుచేశారు.

నైతిక పరాజయం

ఈ ప్రకటనలో జిన్నాగారు అసలు సమస్యను గురించి పెదవిని కదలించనే లేదు సరికదా గాంధి మహాత్ముడనకు దురుద్దేశాలను కూడా ఆరోపించారు. ఇందువల్ల జిన్నాగారు నైతికంగా అపజయం పొందారనే చెప్పవలెను. గాంధిమహాత్ముడున్ను కాంగ్రెస నాయకులున్ను యేమిచెయ్యాలని జిన్నాగారి అభిప్రాయం? జిన్నాగారికి క్షమాపణను దెప్పకోవాలా? తమనాయకత్వమును పూర్తిగా వదులుకోవాలా? మాట నిలకడలేని చంచిత్రపు జిన్నాగారికి దేశమును పూర్తిగా అప్పగించెయ్యాలా?

గాంధిమహాత్ముడు జిన్నాగారికి యీ వుత్తరమును వ్రాయడంవల్లనే స్వయంనిర్ణయ సిద్ధాంతం ప్రకారం హిందూ ముస్లిం సమస్య పరిష్కరించడానికి మహాత్ముడు అంగీకరించాడని స్పష్టంగా తెలియడంలేదా? మహాత్ముడు పాకిస్తానును గూర్చి జిన్నాగారితో చర్చించకుండానే దానికి సంబంధించిన అన్ని అంశములను స్పష్టంగా తెలుసుకోకుండానే పాకిస్తానకు అంగీకరించవలెనని జిన్నాగారు కోరెయెడల జిన్నాగారున్ను మహాత్ముడున్ను కలసి మాట్లాడడం మరేదినికోసం?

జిన్నాగారు యీ రీతిగా గాంధిమహాత్ముని మీదను కాంగ్రెసువారి మీదను కేవలం నిరాధారమైన నిందలను మోపడంవల్ల జిన్నాగారికిన్ని ముస్లిములీగువారికిన్ని యిదివరకు దేశంలో యేర్పడిన కాస్త గౌరవమూకూడా అడుగుమింబిపోతుంది.

జిన్నాగారి మనోభావం

కాంగ్రెసువారిని వదలితే జిన్నాగారు సహించలేరని యిప్పుడు జిన్నాగారు చేసిన ప్రకటనవల్ల నిస్సంశయంగా తోస్తోంది.

భోజనానంతరం నిద్దరమత్తు?

ఇది రకరకాలుగా పొడగడం వల్లనే వస్తుంది. అపాన వాయువుగా వుప్పొంగి, తోడుగుతూ, బుడబుడలాడుతుంది. కడుపు నిండా తిన్నతరువాత ఇలా జరుగుతుంటే 'Bisurated' Magnesia వాడండి. 'Bisurated' Magnesia పుచ్చుకున్న వెంటనే ఉపశమనం కలుగుతుంది. 'Bisurated' Magnesia అన్ని మందుల షాపులందు అమ్మబడుతుంది.

బైసురేటెడ్ మెగ్నీషియా

క్యూబానులో రష్యా విజృంభణము

జర్మనులు కొన్ని మైళ్లు వెనుకకు తగ్గిరి

బర్లిను, మే 28:— జర్మనుప్రభుత్వ వార్తాసంఘమిట్లు తెలిపినది:—

"కాకసస్‌లో క్యూబాను ప్రదేశమున మా సేనలపై రష్యనుసైన్యము తెరలు తెరలుగా వచ్చుచున్నది. రష్యను విజృంభణము చాలా తీవ్రముగానున్నది. జర్మనులు ఎదుటపడి పోరుచున్నారు. రష్యను సంరంభము ఇప్పట్లో తగ్గనదిగా కనబడుటలేదు 1½ మైళ్ల వెడల్పును కొన్నిమైళ్ల పొడుగునుగల ప్రదేశమును ఇచ్చట జర్మనులు ఖాళీచేయక తప్పినదికారు. సోవియటు సేనలు టాంకులను విమానములను విచ్చలవిడిగా ఉపయోగించుచున్నవి."

ఇతర రంగములు

యూక్రేనులో బాలక్లేయాకు దక్షిణమున రష్యను ఫిరంగులు జర్మను ఫిరంగిగుండ్లను నాశనము చేసెను.

స్మాలెన్స్కరంగమున ఒకచోట, శత్రువు దగ్గరకు వచ్చువరకు ఊరకుండి సోవియటు సైనికులు ఫిరంగులు కాల్పుట చేత శత్రువుకు విశేషనష్టము కలిగెను. విశేషనష్టము కలిగిన తర్వాత శత్రువు, పోరుసాగించుటకు బుద్ధిపుట్టక వెనకకు మరలెను.

విమాన పోరాటములు

నల్లసముద్రములో సోవియటు యుద్ధనౌకలును, విమానములును కలసి 27 లేదా సైనికులతో నిండియున్న శత్రువానను మరి 2 బోట్లను ముంచెను. రష్యాలోని జర్మను విమానాశ్రయముల పైన సోవియటు విమానములు వీరవిహారము సలిపినవి. చాలాచోట్ల మంటలు బయలుదేరదీసెను.

కమ్యునిస్టు పార్టీని కార్మికపక్షంలో చేర్చుట

బ్రిటిషుకార్మికపక్షం ప్రాతికూల్యము

లండను, మే 28:— ఇంగ్లండులో కార్మికపక్షముయొక్క కార్యవర్గము యీ క్రింది ప్రకటన చేసెను. కమ్యూనిస్టుపార్టీని కార్మికపక్షంలో చేర్చుకొనుట విషయంలో ఇదివరకుచేసిన నిర్ణయమును కార్మికపక్షము మార్చుకొనదలచుటలేదు. కమ్యూనిస్టుపార్టీని చేర్చుకోవడంవల్ల కొన్ని ప్రమాదములు సంభవిస్తాయి.

రష్యాలో అంతర్జాతీయ కమ్యూనిస్టు సంఘము యెత్తివేయబడింది. కాని విప్లవ పద్ధతులను వారు విసర్జించినట్లుగా అంత మాత్రంచేత భావింపవీలులేదు. ప్రజాస్వామ్య సూత్రములనే కమ్యూనిస్టులు తమ లక్ష్యంగా స్వీకరించిరని భావింపవీలులేదు. కార్మికపక్షం యెడల భక్తితాత్పర్యములతో కమ్యూనిస్టులు ప్రవర్తిస్తామని చెప్పినప్పటికీ వారు ఆ విధంగా ప్రవర్తిస్తారని నమ్ముటకు ఆధారం అవకాశం లేదు. ఇంగ్లాండులోని కమ్యూనిస్టుపార్టీవారు బ్రిటిషు కార్మికపక్షంలో చేరవలెనే యెడల, యీ కమ్యూనిస్టుపార్టీ సంఘాన్ని ముందుగా రద్దుచెయ్యాలి. అటు పిమ్మట వారందరు కార్మికపక్షంలో చేరవచ్చు.

బ్రిటిషు కార్మికసంఘ ప్రతినిధులు రష్యా ప్రయాణం

బ్రిటిషు కార్మికసంఘ నాయకులసర్ వాల్టరు సిట్రయిరుగారున్ను వారి సహచరులగు మరికొందరున్ను మాస్కో నగరానికి పోయున్నారు. రష్యాలోని కార్మికసంఘ నాయకులతో మాట్లాడెదరు. యుద్ధానంతర అంతర్జాతీయ వ్యవహారాలుకూడా మాట్లాడెదరు.

సర్ వాల్టరు సిట్రయనుగారు రష్యాకు వెళ్లివచ్చిన తర్వాత బ్రిటిషుపార్లమెంటులోని అన్నిపక్షముల ప్రతినిధులనున్ను గల ఒక రాయబారవర్గము రష్యాకుపోగలదు.

స్టాలిను అభిప్రాయ ప్రకటన

మాస్కో, మే 28:— మాస్కోలోని రూటరు ప్రత్యేక విలేఖరికి స్టాలిను లేఖవ్రాసెను. రష్యాలోని కమ్యూనిస్టుపార్టీ సంఘము నా రద్దుచేయుటలో తన అభిప్రాయమును స్టాలిను ఆ లేఖలో వివరించెను.

ఇతర రాజ్యాలలో కూడా బోల్షెవిజమును వ్యాపింప జేయుటకు రష్యా ప్రభుత్వము ప్రయత్నించుచున్నదనే మాట అసత్యమని ఋజువు చేయుటకు కమ్యూనిస్టు పార్టీ రద్దుచేయబడినది.

ఆయారాజ్యాలలోని కమ్యూనిస్టు సంఘములు రష్యాయొక్క ఉత్తరువులను అనుసరిస్తున్నాయిగాని స్వదేశాభిమానంతో వ్యవహరించుటలేదని అపనిందను తుడుముట్టించడమైనది.

బాల్కనులలో నాజీసేనలు

దండయాత్ర నెదుర్కొన సన్నాహాలు

ఇస్తాంబుల్, మే 28:— గ్రీసులోను బల్గేరియాలోను ద్రోసులోను మాసిడోనియాలోను 15 జర్మను డివిజనుల సేనయున్ను, 5 ఇటాలియను డివిజనుల సేనయున్ను ఉంచబడినవి. గ్రీసులో మిత్రసేనలు ఎక్కడెక్కడ దిగుబడు పీలుకలదో అచ్చటచ్చట జర్మనుఫిరంగులు విరివిగా ప్రతిష్ఠింపబడియున్నవి.

ఫ్రాన్సులోని మాగినాటు దుర్గశ్రేణిలోని ఫిరంగులు ఆడ్రియాటిక్కు సముద్ర కోస్తాయందు అమర్చబడినవి. బాల్కను రాజ్యాలలోకి మిత్రసేనలు దండెత్తివస్తే యీజర్మను సేనలు యిచట చాలునని అక్షరాజ్యాలవారు భావించుచున్నారు.

ఈడెను ప్రతిజ్ఞ :

నిన్న శుక్రవారం నాడు బ్రిటిషు విదేశాంగ మంత్రి యగు యీడెను గారిట్లు చెప్పిరి:—

నాజీప్రభుత్వం ఫాసిస్టు అధికారం పూర్తిగా ఓడిపోయేవరకు అణగద్రొక్కి వేయబడేవరకు బ్రిటిషు విమానదాడులు తీవ్రంగా సాగింపబడుచునే యుండును. అని మసోలినీ హెచ్చరిస్తు చెప్పిన.

ముసులోని సంకల్పం

ఇటాలీలోని ఫాసిస్టు పక్షనాయకునితో ఒక రహస్యసమావేశం నిన్న జరిగినదనియు ఆ రహస్యసమావేశంలో ముసులోని తన సంకల్పమును వెల్లడించెననియు మొరాకో రేడియో ప్రకటించెను. సిసిలీలోను సార్డీనియాలోను కట్టకడపటివరకు పోరాటము చేయబడునని ముసులోని సంకల్పించెను.

ఇటలీ విమానదళములో ఇదివరకు గొప్ప పేరు పొందియుండిన వీరుడు డీహాటు గారు పెద్దవిమానదళములతో దండెత్తి బాంబులు వేసి రావలెనని ఇదివరకు వాదించుచుండెను. అట్టిది ఏవిధంగా సాధ్యమగునో వ్రాసియుండిరి. కాని, డీహాటుగారి వ్యూహములు సిద్ధాంతములు కాగితాలమీదనే ఉన్నవి గాని అవి ఎన్నడూ అమలుజరుగలేదని ఇటాలియను పత్రికలు డీహాటుగారిని నిరసించుచున్నవి.

న్యూసుక్రానికలు సూచన

లండను, మే 29:— నౌకాదళ చర్యలలో కల్ల పెద్దచర్య త్వరలో జరుగనున్నవి. మిత్రసేనల యూరోపుఖండంలో దించి యుద్ధంకొనసాగించుటకు తగు నౌకాదళం ఏర్పాటులున్నియు పూర్తి అయినవి, అని నేడు న్యూసుక్రానికలు నౌకావిలేఖరి వ్రాయుచున్నాడు.

"15 అం. ఫిరంగులు గల యుద్ధనౌకలు, విమానవాహకనౌకలు మున్నగునవి అపుడే ముఖ్యస్థలములందు దుంచబడినవి. మధ్యధరా సముద్రములోనున్న అక్షరాజ్యాల నౌకాదళమును కనిపెట్టుచున్నవి. నార్వేతీరమున బాల్టికు తీరమునగూడ గలవు. ప్రయాణ నౌకలను సైనిక వాహక నౌకలుగ మార్చుట మున్నగు పనులన్నియు సిద్ధమయినవి విమానాలతో డ్రాపుటుతో సైన్యాలను, సముద్రదాటించే మహత్కార్యమత్తమొప్పగింపబడినదని నౌకాదళంవారు గుర్తించిరి.

మునిగిన స్టీమరుల సంఖ్య భీకరీచేయబడింది. యుద్ధం ప్రారంభంలో కన్న యిపుడు డిస్ట్రాయరులు సబుమెరైనులు మనకయెక్కువగ గలవు. అమెరికా ఇంగ్లాండులు యిపుడు యెక్కువగ నిర్మించుచున్నవి. ఇపుడు యూరోపుపై వెంటనే దండయాత్ర సాగించుట యెక్కువ కులభం."

హిట్లరు తప్పుకుంటున్నాడు

ఇటలీపై మిత్రసేనలు దాడివచ్చునని ఊహించి హిట్లరు ఇటలీ ఆస్పత్రులనుండి చికిత్సనొందుచున్న జర్మనులను ఆస్ట్రియాకు జర్మనీకి తెప్పించుకొంటున్నాడు. అని స్టాకుహోము వార్త తెల్పుచున్నది.

రోము రేడియో వార్త యీ భయాన్ని బలపరుస్తున్నది." శత్రు నౌకలు పైన్యాలను రవాణా చేయదగ్గవి. ఆయుధాలతో కూడ మొరాకో ఆల్జీయర్సులేవు లంగున్నవి. బిజర్టా హార్బరు వీటికుంపుపై దాడి జరిగెను." అని రోమువార్త.

ఇటాలియను దీవులపై మిత్రవిమాన సంరంభము

డెసిమో మన్నూపైన శత్రు విమానములతో పోరాటము

లండన్, మే 28:— మిత్రమండలి ప్రకటన:—

నిన్న మధ్యాహ్నం సార్డీనియాలో డెసిమోమన్నూ మీదకు ట్యూనీసియానుండి మిత్రవిమాన బృందములు బయలుదేరవలినవి. 80 శత్రువిమానములతో పోరాటము కొనసాగెను. 13 శత్రువిమానములు కూల్చబడినవి పోరాటము సుమారు పావుగంటసేపు సాగెను. మిత్రవిమానములు డెసిమోమన్నూపై బాగా బాంబులు వేసెను. బాంబులు వేసి తిరిగి వచ్చునపుడే శత్రువిమానములతో ఈ పోరాటము జరిగినది. ఒక్క అమెరికను విమానముమాత్రము సముద్రములో పడినది. కాని విమానికుడు సురక్షితముగా మన్నాడు. నిన్నటి బాంబు ఘాతములవల్ల డెసిమోమన్నూ విమానాశ్రయములోని శత్రువిమానము లనేకము నాశనమైనవి. సార్డీనియాలో సిడ్రోమీదుగ మరల బాంబులు మన్నవకు పాత్రమైనది.

పాంటిలేరియా

పాంటిలేరియాలో ముఖ్య లక్ష్యములపై మరల నిన్న బాంబులవృష్టి కురిసెను.

గ్రీసు కోస్తా

గ్రీసు ఆస్నియకోస్తావద్ద రెండు శత్రు నావలు ముంచబడెను.

ఎస్సెనుపై విమానదాడి

జర్మను ఆయుధఫ్యాక్టరీల విధ్వంసము

లండను, మే 28.— బ్రిటిషు ప్రకటన:—

"గురువారంరాత్రి జర్మనీలో రూర్ ప్రదేశమున ఎస్సెనులోని క్రుప్పు ఆయుధ ఫ్యాక్టరీలపైన బ్రిటిషువిమానచోదకులు బాంబులు వేసివచ్చెను. అక్కడకుపోయిన మా బాంబరు విమానములలో 23 తిరిగి రాలేదు. జర్మనీలో అన్ని పట్టణములలోనకన్నా ఎక్కువగా దెబ్బతిన్నది, ఎస్సెను. గురువారంరాత్రి దాడి జరిగిన తర్వాత పట్టణములో నీప్రక్కన చూచినను అగ్నిజ్వాలలు ప్రజ్వరిల్లుచుండుటను అగ్నిజ్వాలలు ప్రజ్వరిల్లగలిగిరి. శత్రువైమానికులు వచ్చునప్పటికి వారు తమపని ముగించుకొని వెడలిపోయిరి."

జేనాలో దృఢీకరణములను తయారుచేయు కార్ల్‌జేస్సు కంపెనీ ప్రపంచమంతటను ప్రసిద్ధి. ఈ పరికరములు లభించకపోయిన జర్మను సైనికదళములు నౌకాదళములు విమానదళములు యుద్ధరంగములలో జతలహలసునని తెలిసియే ఈ స్థలముపై దాడికి మిత్రవిమానబలము సన్నాహమై వచ్చినది.

జిబ్రూగ్గీపై విమాన సంరంభం

ఎస్సెను జేనులు కాక నిన్న విమానదాడులకు గురయ్యే మరొక ముఖ్యలక్ష్యము గానున్న స్థలము జీబ్రూగ్గీ. ఇక్కడ బ్రిటిషు విమానములకోసం ఓడెస్సు వారి కర్మాగారములపని పట్టించివచ్చెను.

జేనాలోకార్లుజస్ ఫ్యాక్టరీకి కాక కండ్ల అద్దములు తయారుచేయు పాటకం పెనీ వారి యంత్రాగారములుకూడ దెబ్బలు తిన్నట్లు బ్రిటిషుప్రకటన తెలుపుచున్నది.

జపాను పార్లమెంటు సమావేశము

లండను, మే 28:— జపాను పార్లమెంటగు డయట్, సప్లిమెంటరీ బడ్జెటు చర్చకొరకు జూను 15 వ తేదీనుండి మూడురోజులు సమావేశమగునని జపానువార్తా సంఘము తెలిపినది.

జర్మనీలో భూకంపం

లండను, మే 28:— నిన్నరాత్రి జర్మనీ పైబుతిభాగమున ఫ్రాంకుఫర్టులోను, అనేక యితర స్థలములలో భూమి కదిలెనని జర్మను వార్తా సంఘము తెలుపుచున్నది.

డా॥ జేన్సుగారికి న్యూయార్కు పౌరసత్వగౌరవం

న్యూయార్కు, మే 28:— నిన్న డా॥ జేన్సుగారి 59 వ జన్మదినమున వారికి న్యూయార్కు పౌరసత్వ గౌరవ మొసగబడెను. ఈ సభ న్యూయార్కు నగరహాలులో జరిగెను. డా॥ జేన్సుగారు మేయరు లగార్డియాగారి అతిథి అయియుండిరి.



ఖటావ్ వాయల్సు మనదేశములోనే గాక దేశాంతరములయందు కూడ అత్యంత ఆదరము పొందుచున్నవి. 65 సంవత్సరములు పైబడిన ఖ్యాతిగల మిల్లులలో తయారయిన ఈ వాయల్సుయొక్క అద్భుతమైన నునుపూ, నేలా, పనితనమూ ఇతర వాయల్సులో లభించనేరవు.

ఖటావ్ వాయల్సు

అద్దకము వేయునవి, రంగువేయనవి, మెర్సరైజు చేయనవి.

దిఖటావ్ మెర్జర్సైజింగ్ అండ్ డైయింగ్ కంపెనీ, లిమిటెడ్, బొంబాయి.

Prof. GO-WIN-DONE

ప్రొఫెసర్ గోవిందన్

భువుని సుప్రసిద్ధుల్లో నొకరైన ప్రస్తుత వ్యక్తి శ్రీ.గోవిందన్ చరిత్రను చెప్పుటకు సంతోషించుచున్నాము. మూలికలు, మూగవెర్రులు, వీ. వ్యాధులు నివారింపబడును. 3 వ్రస్నాలు రు 4/- అదనము పూర్తి వివరములు రు2/-. వేళలు: ఉ. 8 నుండి 12 వరకు మ. 3 నుండి 7 వరకు. రూము నం.20. ఫోన్:4121. మూసాపేట్ రోడ్, ముంబయి నం. 20. హైదరాబాదు నివాసులు, దూరప్రదేశములవారు తమ వ్యాధులను వివరించి వ్రాయదగినది. పంచప్రదేశములలోనున్నవారు మందులు జాబులద్వారా పంపబడును.

EDUCATIONAL

స్త్రీలకుక్లాసులు. జెనారస్ హిందూ యూనివర్సిటీ అడ్మిషన్ పరీక్ష. తెలుగు విద్వాన్, హిందీ, సంగీతం, నాట్యము, పెయింటింగు, చేకాగితం, యితర వృత్తులు నేర్పబడును. హాస్టలు సౌకర్యము కలదు

వేలం నోటీసు

విజయనగరం వి. తాణా, పినతరిమి గ్రామం సర్వే, 18, 23, 24, 26, 27 సుమారు యె 99-00 ల బంజరు మెట్టు భూములు 1-6-48 తేదిని విజయనగరం కోటలో సాగుహక్కు నజరానాకు బహిరంగముగ యేలం వేయబడును.

(సం.) కె. ఎన్. అనంతరామన్,
యెస్టేటుకలెక్టరు, విజయనగరం.

టెండరు నోటీసు

పాలకొల్లు మునిసిపాలిటి

ఇందుమూలముగా తెలియజేయున దేమనగా, 1943-44 సం॥మునకు యీ మునిసిపాలిటి ఉపయోగం నిమిత్తం కావలసిన స్టేషనరీ సామానులు లైటింగు సామానులు సరఫరా చేయుటకు సీలుచేసిన టెండరులు 10-6-1943 తేది సాయంత్రం 3 గంటల వరకు కమీషనరుగారిచే తీసుకొనబడును. టెండరు మరతులు ఫారములు మునిసిపల్ ఆఫీసులో రెండు రూపాయలు జమకట్టిన మీదట పంపించబడును.

మునిసిపల్ ఆఫీసు,
పాలకొల్లు, 25-5-43. | కమీషనరు.

నోటీసు

పెనుకొండ డి॥ ము॥ కోర్టులో

అ. నెం. 118/43 అర్జి నెం. 310/43

వాది:-మాళి తిమ్మన్న కొడుకు నొడ్డ దాసప్ప.

ప్రతివాది:—తోటద ఈరప్ప,

ఉభయవాదులు:- మడకశిరా తా॥ తండేహాల్లి మజరా, గౌడనకుంటిగ్రామం కాపురస్తులు.

వాది, సదరు గౌడనకుంటి గ్రామంలోగల "శైలేదేవత"కు భక్తుడులైన కాపులపరముగాను, సదరు గ్రామంవారి పరముగాను, సదరు దేవతయొక్క దేవాలయము ముందరగల బయలుజాగా గ్రామోత్సవ రథోత్సవానికిన్నీ పరమ జరుగుటకున్ను ఆవశ్యకమనియు సదరు బయలుప్రదేశముపైకి రథము 3 రోజులు నిలుచు ప్రదేశమును ప్రతివాది ఆక్రమించి అందులో ఇల్లు కట్టుటకై ప్రయత్నించి, చుట్టుగోడలు కట్టినాడనియు ఆగోడలు కోర్టుద్వారా పడగొట్టించవలెననియు దావాచేసినాడు. సదరు దేవతకు భక్తులు అయ్యారుమంది వుంటున్నారు గనుక భక్తులందరి పరముగాను, సదరు గ్రామంవారిపరముగాను వాదే రిప్రెజెంటేటివుగా దావా చేయుటకు కోర్టువారియొక్క ఉత్తరువు కోరినాడు. ఇందుకు ఆక్షేపించువారు 14-6-43 తేది హాజరుఅయ్యి తకరారు చేసుకోవచ్చునని తెలుపబడినది.

పెనుకొండ 1-5-43 } రొద్దం వెంకోబరావు, వాది ప్లీడరు.

జ్యోతిషము

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీర్లుచేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీర్లకవరుసహా పంపుటకు రు 1/8/- సం॥ర ఫలితం నెలలవారీ రు 1/12/-.
పండిత నేమాని సోమేశర్మ, కాకినాడ

ఉచితము

నెలకు రూ. 775/-లు గణించుకోండి

నెలకు రూ. 775/-లు గణించుకోవాలనుకునేవారు పుంజీ, మారియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీని సంబోధించుకోండి గమనులాల ఫ్రెంచిగోల్డు ఒకజత ఫౌన్సీగా జులు, ఒకజత చెవిపోగులు, కొత్తమోస్తరు ఉంగరాలు రెండు కాంపిలుగా మంపబడును. [illegible] A(2-85)

THE ALLIED TRADERS,
(A. P.) P. B. 201, Lahore.

గంటలపంచాంగం

స్వభాను నం॥ వైశాఖ బ॥ ద్వాదశి
1943 సం॥ మే 30 ఆదివారం

ఆ॥ ద్వా తె 4-7 రేవ ఉ 11-15 వర్జ్యం లేదు.

బ॥ త్రయోదశి మే 31 సోమవారం

సో॥ త్ర రా 3-35 అశ్వి ఉ 11-9 వర్జ్యం ఉ 7-10 ల 8-46 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ వైశాఖబ॥ ఏకాదశి
శనివారము

జిన్నాగారి బండారం

కాయద్-ఎ-ఆజం జిన్నాగారి బండారం బయటపడినది. గాంధిగారు నాకు జాబు వ్రాయుదో దానిని నా కందజేయకుండనుండుటకు ప్రభుత్వమునకు గుండెలుండునా యని గర్జించిన జిన్నాగారు, అటుల ఆపినయెడల వ్యవహారము తీవ్రమగునని ప్రభుత్వమును హెచ్చరించిన జిన్నాగారు, నిలచి ప్రభుత్వచర్యను ఖండించుటకంటె తన పరిమితుల గుర్తించి, వెనుకకు మరలుటయే వివేకమని నిశ్చయించుకున్నారు. గత 25 వత్సరములలో జిన్నాగారి రాజకీయముల గమనించుచున్నవారి కిది ఆశ్చర్యం కల్గింపదు. జిన్నాగారి కింతవరకు భారతీయులలో సాంఘికవిభేదముల నధికమొనర్చి, తన నాయకత్వాన్ని సుస్థిరం చేసుకోవడము, భారతస్వాతంత్ర్యముకొరకు పోరాడుచున్న కాంగ్రెసును ప్రతిఘటించి అడ్డుతగులటం తప్ప, దేశస్వాతంత్ర్యముకొరకు ప్రభుత్వముతో పోరాడుట అలవాటు కాలేదు. అందుచే, జిన్నాగారిపుడు ప్రభుత్వముతో ఘర్షణ పెట్టుకొనుటకు సాహసించెదరని యెవరును కలంచియుండరు.

ప్రభుత్వమువారి చర్యచే తనకు గల్గిన పరాభవం జిన్నాగారి కెంతయో ఆగ్రహము కలుగజేసినది. కాని, జిన్నాగారు ఆ యాగ్రహమును ప్రభుత్వముపై వెల్లడించకపోవుటకు, గాంధిజీని తిట్టిపోయుటకు పూనుకొనుట ప్రారంభించెను. గాంధిగారు జాబును, ముస్లింలీగుకును బ్రిటిషు ప్రభుత్వమునకును ఘర్షణ పెట్టుటకు వ్రాసెననియు, ఇది కారాగారమునుండి యేవిధముగ వైనను బయటపడుటకుగాను, గాంధిజీ వేసిన యెత్తనియు, జిన్నాగారారోపించుచున్నారు. ఈ వాదము ఎంత అసంబద్ధమైనదో అతడాలోచించుకొననటుల లేదు. గాంధిజీ నిర్బంధమునం దుంచుటకుగాని విడిచుటకుగాని జిన్నాగారి కేమి అధికారమున్నది; ఆ యధికారము భారతప్రభుత్వమునకు, వారి యజమానులగు బ్రిటిషుప్రభుత్వమునకు మాత్రమే వున్నది. అందుచే గాంధిజీ తనవిడుదలను కోరితే వారికి వ్రాయునుగాని జిన్నాగారి కెందుకు వ్రాయవలెను. తనకు గల పరిమితులు జిన్నాగారికి తెలియకపోవచ్చు. కాని జిన్నాగారి పరిమితులు గాంధిజీకి తెలుసు. గాంధిమహాత్ముడు జాబులో తనను కలియుటకు అభిలాషను వెల్లడించెనేగాని, హిందూ మహమ్మదీయ సఖ్యతకు తాను దెలిపిన మరతులను అంగీకరించితినని వ్రాయలేదని జిన్నాగారు మరియొక ఆక్షేపణ దెలుపుచున్నారు. ఇట్లనుటలో జిన్నాగారి యుద్దేశ మేమియో బోధపడుట లేదు. గాంధిమహాత్ముడు, జిన్నాగారిని చూడగోరినది, సమాధాన మార్గములు గురించి సంప్రదించుటకేగాని అన్యకార్యములకు గాదు కదా. దీనినిబట్టి, గాంధిజీ ఏదోవిధముగ ముస్లిలీగుతో సఖ్యత కుదుర్చుకొనుటకు ఆతురతతో నుండెనని స్పష్టపడుటలేదా? జిన్నాగారికి సమాధానోద్దేశమేమాత్రమున్నను, ఈ యవకాశము నుపయోగపరచుకొనియుండనక్కరలేదా?

గాంధిజీచుండి తాను గోరునది ఇట్టిజాబుగాదని జిన్నాగారు దెలుపుచున్నారు. గాంధిమహాత్ముడు, గత ఆగస్టుమాసపు కాంగ్రెసునిర్ణయములకు పశ్చాత్తాపమును వెల్లడించి ఇకమీద నట్టి కార్యక్రమముల దరిచేరమని వాగ్దాన మొనర్పవలెనట, పాకిస్థాన్ నిర్మాణమున కంగీకరించి ముస్లింలీగుతో సమాధానపడగోరుచుంటినని గాంధిజీ వ్రాయవలెనట, అపుడు తాము గతమును విస్మరించెదరట. జిన్నాగారు ముస్లింలీగు నందు ప్రసంగించుచు "రాజప్రతినిధికి జాబు లెందుకు, రాయబారసూచన లెందుకు! గాంధిగారు నాకే సరాసరి వ్రాయరాదా?" అని నుడివిన వాక్యములబట్టి, అత డపుడు సమాధానమునకు సిద్ధముగ నుండెననియు, గాంధిజీగూడ అట్టి సమాధానవాంఛను వెల్లడించిన చాలుననియు మాత్రమే ఇతరులు తలంచిరి. జిన్నాగారిపుడు, కాంగ్రెసు నిర్ణయముల గురించి గూడ, గాంధిమహాత్ముడు పశ్చాత్తాపము వెల్లడింపవలెనని క్రొత్తషరతును దెలుపుచున్నాడు. ఆ కాంగ్రెసు తీర్మానము బ్రిటిషు ప్రభుత్వమునకు సంబంధించినది. ముస్లిములీగుకు సంబంధించిన వ్యవహార మెద్దియు నందులేదు. దానినిగురించి జిన్నాగారికి వ్రాయవలసిన దేమున్నది భారతప్రభుత్వమువారు జిన్నాగారి కీజాబును అందజేయ నిరాకరించుచు గావించిన ప్రకటనయందలి షరతులను గాంచి తా నెంత ప్రగల్భములు పల్కినను—ప్రభుత్వమునకు కాంగ్రెసుకు గల వివాదము తేలువరకు అధికారులు తనకు జాబు నందచేయరని దెలిసి జిన్నాగారు గుణపాఠము నేర్చుకొననటులున్నది. అట్టివో జిన్నాగారికింకను ఈ ప్రగల్భము లెందుకు?

హిందూమహమ్మదీయ సఖ్యత విషయమున జిన్నాగారి విపరీత వర్తనము మహమ్మదీయులలో ఇదివరకే చాల అలజడి గల్గించుచున్నది. దానివలన, మహమ్మదీయులకు పాకిస్థాన్ రాకపోవుటయే గాక, భారతదేశ స్వాతంత్ర్యము గూడ దూరమగుచున్నది. హిందువులును మహమ్మదీయులును గూడ శాశ్వతముగ బ్రిటిషు పాలనయందే యుండవలసిన పరిస్థితు లేర్పడుచున్నవి. ఇట్టి జిన్నాగారి నాయకత్వము తమకెంత శ్రేయస్కరమో, ముస్లింలీగు అభిమానులగు మహమ్మదీయులు నిర్ణయించుకొనవలసిన సమయము రాలేదా?

మాంగ్డాకు ఉత్తరాన పహారా చర్యలు

అరఖాన్ రంగంలో మరే విశేషములేదు

న్యూఢిల్లీ, మే 28:—

మాంగ్డా, బుతిడాంగ ప్రాంతానికి ఉత్తరముగా జపానీయుల కొద్ది గస్తీ చర్యలు జరుగుట తప్ప యీ వారములో అరఖాన్ రంగమున పరిస్థితిలో ఎట్టి మార్పులేదని ఇండియా సమష్టి యుద్ధకార్యాలయము ప్రకటనలు పుచున్నది.

నిన్న మే 27 వ తేదిని ఆర్. ఏ. యఫ్ బాంబర్లు పోరాటవిమానాల సహాయంతో వల్లి అక్యాబుదీవిలో ఒక గ్రామమున బాంబులేసెను. చాలావరకు అన్ని బాంబులు లక్ష్యానికి తగిలి ప్రేలుట కానవచ్చెను హర్రికేను విమానాల జట్టు బుతిడాంగకు దక్షిణమున శత్రుస్థావరములను ఒక వంతెనను మరఫిరంగులతో దెబ్బతీసెను. మన విమానాలన్ని భద్రముగా తిరిగివచ్చెను.

ఇటలీకి మనులోని తెచ్చిపెట్టిన ముప్పు

తీవ్ర విమానదాడులకు ఇటలీ గురియగును

మసులోనికి ఈడెను హెచ్చరిక

పోర్ట్సుమవుతు, మే 28:—

బ్రిటిషు విదేశాంగమంత్రి యీడెనుగారిట్లు చెప్పిరి:—

ఇటలీలోను జర్మనీలోను యుద్ధతంత్రమునకుఆయువుపట్టులైన ప్రదేశములన్నింటిని ఖాదను మిత్రవిమానాలు తీవ్రంగా దాడి చేసి బాంబులు వేయును. ఈ విమానదాడులకు ఇటలీ చాలా వీలుగాఉంది. బ్రిటిషు బాంబులకు ఇటలీ ఇక కాచుకోవలసియున్నది. హిట్లరు పతనమునచేరి యీ యుద్ధంలో ఇటలీ పోరాడుచున్నంతకాలము ఇటలీలోని ఫాసిజమును హతమునర్చుటకు ప్రయత్నిస్తాము. ఇటలీకి ఈ ముప్పును యీ ప్రళయమును తెచ్చిపెట్టినది. మసులోనీ కాబట్టి, ఇటలీ ప్రజలు యీ బాంబు దెబ్బలకు ఓర్చుకోవలసినదేనా అనే విషయం ఇప్పుడే నిర్ణయించుకోవాలి.

బ్రిటిష్ నౌకానష్టం

మన నౌకానిర్మాణం హెచ్చుతోంది. మన నౌకా నిర్మూలనం తగ్గుతోంది. శత్రు జలాంతర్గాముల ముంపు హెచ్చుతోంది శత్రు జలాంతర్గముల పోరాటం జరుగుచునే యున్నది.

విమానదాడులు

విమానములనుండి బాంబులను ఆయా పట్టణములమీద వెయ్యడం నిలిపివేయవలెనని కొందరు వాదిస్తున్నారు. కాని ఇంగ్లాండు మీద శత్రువిమానాలు బాంబులు వేస్తున్నాయి ఈ విషయమై వారేమీ ప్రస్తావించడంలేదు.

నేడు బాంబుదెబ్బలు తినవలసిన వంతు జర్మనీది, ఇటలీది. హాన్సానగరమున్ను, రాట్టర్డాం నగరమున్ను జర్మనువిమానదాడుల వల్ల ధ్వంసం చేయబడినందుకు జర్మనుపర్వ్యేనాని గోరింగు సంతోషించెను. ఆ జర్మను విమానదాడి ఫిల్ముకూడా తీసియున్నాడు. ఖైదీలను భయపెట్టడానికి ఈ ఫిల్ముతీశారు. వారు చేసినవిధంగానే వారికిప్పుడు చేయబడును. ఫాసిస్టులు నాజీలు రూపుమాపబడేవరకు యీ విధంగా జరుగును.

స్పెయిను ప్రభుత్వప్రకటన

స్పెయిను రేడియోలో స్పెయిను ప్రజల నుద్దేశించియున్న స్పెయినుకు చెందిన మొరాక్కోలోని ప్రజల నుద్దేశించియు యీ క్రిందిరీతిగా చెప్పబడెను:—

విమానదాడులనుగూర్చి విమర్శిస్తే స్పెయిను పత్రికలు యీ క్రిందివిషయమును గమనించవలెను.

(1) సామాన్య ప్రజలమీద బాంబులు వేయడం ప్రత్యేకంగా ముఖ్యమైన విషయం కాదు. కాని అందువల్ల సంక్షోభం కలుగుచు. ప్రతీకారములు జరుగును.

(2) సైనిక స్థావరములపై బాంబులు వేయడం న్యాయమే.

(3) బాంబులు ఏదేశపు విమానాలు వేసినా విమర్శించవలసిందే. ఈ విషయాలను గూర్చి సంపాదకీయ వ్యాసములను వ్రాయరాదు, అంతర్జాతీయ పండితులు వ్రాసిన వ్యాసములను మాత్రం ప్రకటించవలెను.

ట్యునీసియాకు అమెరికను, బ్రిటిష్ సప్లయిలు

ఉత్తరాఫ్రికా, మే 28:—

రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

ట్యునీసియానుంచి శత్రుసేనలు వెనలిపోవునప్పుడు ట్యునీసియాలోని వస్తుసామగ్రులన్నింటిని అచటినుండి ఖాళీచేసి తీసికొనిపోయిరి. అందువల్ల ఇప్పుడు ట్యునీసియాకు కావలసిన వస్తుసామగ్రులను అమెరికనులు బ్రిటిషువారు సప్లయిచేయుచున్నారు. ఆహారపదార్థాలు, వస్త్రములు, మందు సామానులు మే 8 తేదీనుండియు పంపిస్తున్నారు. బ్రిటిషుసేనలు ట్యునీసియాలో ప్రవేశించిన దినమునాడే 14 లారీల సరకు తీసికొనిపోబడెను. మరునాడు 3 నావల నిండ 700 టన్నుల సరకులు ట్యునీసియా రేవులకు చేర్పబడెను.

వారంరోజులలో 7,500 టన్నుల పరిణామంగల ఈ క్రింది సరకులు సప్లయిలు డెలివరు చేయబడెను, డబ్బాపాలు, పిండి, చక్కెర, దూది, బట్టలు స్త్రీలకు పురుషులకు కావలసిన వస్త్రములు.

ఉత్తరాఫ్రికాలో ఆర్థిక వ్యవహార మండలి ఏర్పాటు చేయబడింది. ఈ ఆర్థిక వ్యవహారమండలిద్వారా ట్యునీసియా ప్రజకు కావలసిన సామగ్రులు సప్లయి చేయబడుచున్నది.

అమెరికానుంచి అరవు కవులు పద్ధతి ననుసరించి సప్లయి చేయబడిన వస్తు సామగ్రులు ఇచటికి చేర్పబడెను. మరికొన్ని సామగ్రులు ఇంగ్లాండునుండి తెప్పించబడెను.

నైరృతి పసిఫిక్

లే విమానాశ్రయంపై 28 టన్నుల బాంబులు

శత్రువిమానాల నష్టము

లండను, మే 28:—

మిత్రమండలి ప్రకటన:—

"నైరృతి పసిఫిక్ ప్రాంతమున న్యూగినీలో లే రేవుపైన మిత్రపైమానికులు 28 టన్నుల బాంబులను 12 వేల బారలసంస్థను పడవేసిరి. సప్లయిలను చేర్చియుంచిన ప్రదేశము తగులబడి చెలరేగిన మంటలు కొన్నిమైళ్ల దూరము వరకు కనబడెను లే విమానాశ్రయములో 2 శత్రువిమానములు నాశనమయ్యెను. బాంబులలో కొన్ని ప్రేలుడు బాంబులు చిన్నచిన్న ముక్కలుగా పగిలి అధికముగా హాని కలిగించుబాంబులు కొన్ని. కొన్ని చిచ్చు బాంబులు. నేలకు కొలది గజముల దూరమువరకు వచ్చి మిత్రవిమానములు బాంబులు వేసెను. ఒక మిత్రవిమానము పడిపోయినది. ఫిన్స్చ్ హాఫెన్ రేవు సమీపమున కాకూకూ గ్రామము దాడికి గురియయ్యెను. మడాంగు రేడియోస్టేషను విమానాశ్రయము పాడైనవి.

జపాను విమానదాడి

న్యూగినీకోస్తా మొరాబి మంబేకీమీదకు పడ్లస్ రేవుపైకి శత్రువిమానములు వచ్చినవి. కాని యెక్కువనష్టము కలుగలేదు.

హవాయినుంచి శత్రువుపైదెబ్బ

అమెరికను నేనాని ప్రకటన

వాషింగటను, మే 28:—

పెర్ల్ రేవుగల హవాయిదీవులలో అమెరికను సేనకు అధిపతిగా ఎమ్మర్సన్‌గారి బదులు రిచర్డ్సనుగారు నియమింపబడిరి. రిచర్డ్సనుగారు ఏదో క్రొత్తఉద్యోగమును స్వీకరించుటకై అమెరికా సంయుక్తరాష్ట్రములకు పోవుచున్నారు. ఎమ్మర్సన్‌గారిట్లుచెప్పిరి:-

"హవాయిప్రాముఖ్యము అనుదినమును హెచ్చుచున్నది. ఇచ్చట కేంద్రీకరింపబడిన అమెరికను బలము జపానువారిపై దెబ్బకొట్టుటకు సిద్ధముగానుండి పైకుంచి ఉత్తరువుకొరకు వేచియున్నది. ఆ ఉత్తరువు ఎప్పుడు వచ్చునో చెప్పజాలను."

యుద్ధకార్యకలాప నూతన కార్యాలయము

వాషింగటను, మే 28:—

అమెరికను యుద్ధయత్నమును కేంద్రీకరించి యుద్ధకార్యకలాపం సరిగా జరుగునట్లు చూచుటకు కొత్త కార్యాలయమును రూజవెల్టు అధ్యక్షుడు యిపుడు స్థాపించియున్నాడు. ఈ కార్యాలయము అధికారిగా జేమ్సు యఫ్ బిర్నెస్‌గారు నియమింపబడిరి. యుద్ధపనుల యొక్క నిర్వహణ విషయములో వీరికి సర్వాధికార ముండును యుద్ధ సామగ్రి ఉత్పత్తిచేయు ఏజెన్సీలు వాటి పనులను సరిగా నిర్వర్తించునట్లు చేసి సామగ్రి రవాణా మున్నగు కార్యములను వీరు చూచుకొందురు. బిర్నెస్‌గారికి ఒక కమిటీ తోడ్పడును. ఆ కమిటీలో స్టిమ్సను, కలనలు నాక్సు, హారీ హాప్కిన్సు, డోనాల్డు నెల్సన్ మున్నగు అమెరికను ప్రభుత్వాధికారులు కలరు.

పోప్ పయస్ వైనాజీల ఆరోపణలు

లండన్, మే 28:—

12 వ పోప్ పయస్ గారు జాతీయ సోషలిజము పట్ల తన ప్రతికూల వైఖరివల్ల యుద్ధమును పురికొల్పుటలో బాధ్యులైయుండెనని జర్మనులు గావించిన ఆరోపణ నిరాధార మైనదనియు ప్రచారము కొరకు గావింపబడ్డ ఆరోపణ యనియు వాటికన్ రేడియో యీ రాత్రి దెలిపెను. 12 వ పోప్ పయస్ గారు బ్రతికి యున్నంతకాలము ప్రపంచ శాంతి కొరకే పాటుపడిరనుట ప్రపంచమంతటికి తెలిసిన విషయమేయని తెలుపబడెను.

యుద్ధ సామగ్రి ఉత్పత్తి

లండను, మే 28:—

కొత్తగా తలపెట్టబడుచున్న యుద్ధపన్నాగాలను అవసరమగు సప్లయిలు సరిగా అందుటకు బ్రిటను, అమెరికా, కెనడాలలో యుద్ధసామగ్రి ఉత్పత్తి అతిచురుకుగా కొనసాగింపబడుచున్నదనియు ఇందుకు కావలసిన ముడిపదార్థముల సప్లయి యీ మూడు దేశాలలో విశేషముగా అధికమైయున్నదనియు ఒక సమష్టి నివేదిక దెలుపుచున్నది.

అట్టూ యుద్ధము ఆఖరుదశ

చికగాఫ్ రేవు త్వరలో అమెరికను వశమగును

వాషింగ్టను, మే 28:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల నౌకాదళశాఖవారి ప్రకటన:—

"ఉత్తరపసిఫిక్ ప్రాంతంలో అట్టూదీవిలో జపానువారి మూడవ ముఖ్యస్థావరముకొఱకు యుద్ధము జరుగుచున్నది. అమెరికనుల కనుకూలముగా సాగుచున్న ఇచ్చట యుద్ధము త్వరలో ముగింపునకు వచ్చును. చికగాఫ్ రేవుకు రెండుమైళ్ల దూరమునగల ఫిష్‌హుక్ కొండలో కొన్ని ముఖ్యస్థలములు అమెరికనువశమైనవి కోరీసు పరస్సుకు దక్షిణమున శత్రుసేనను తుదముట్టించుటకు ప్రయత్నము ప్రారంభమైనది.

విమాన సహాయము

నేలమీదపోరు అమెరికను సేనలకు అమెరికను విమానము లత్యంతము తోడ్పడెను.

కిస్కాపై విమానదాడులు

అట్టూకింకను పడమరగా జపాను కింకను దగ్గరగా నున్న కిస్కాదీవిపై అమెరికను విమానములు యెక్కువగా పనిచేయుచున్నవి. అట్టూ పట్టుకొన్న తర్వాత కిస్కాను పట్టుకొనుట అమెరికనుల సంకల్పము. కిస్కాలో జపానువారి స్థావరములపై యాదుసార్లు దాడులు జరిగెను. విమానాశ్రయమునకు కొంతనష్టము కలిగెను."

చికగాఫ్ రేవుకు అపాయము

అట్టూలో చికగాఫ్ రేవు త్వరలో శత్రువు చేతిలోనుండి జారిపోవుట నిశ్చయము. నైరృతిగా ఫిష్‌హుక్ కొండ చాలా దరకు శత్రురహితమగుటవల్లను, దక్షిణమున కానిర్కా కోరీసు పరస్సుల మధ్య నున్న ప్రదేశమున అమెరికను విజృంభణము హెచ్చుటవల్లను చికగాఫ్ రేవులోని శత్రుసేనకు నైరృతి దక్షిణములనుండి అపాయ మేర్పడుచున్నది.

మూడు, నాలుగు రోజులలో విజయము

చికగాఫ్ ప్రదేశమున మూడు నాలుగు రోజులలో అమెరికను సేన విజయము సాధించగలదని ప్రముఖులను కొనుచున్నారు.

వాతావరణ స్థితి

కొండలోయలు దట్టమైన మంచుతో నిండియున్నవి. సమస్థలములలో చక్కని ఎండ కాయుచున్నది. అమెరికను సైనికులీ రెంటిని అనుభవించుచున్నారు.

చికగాఫ్ వంకకు త్రివార్గ పురోగమనం

నైరృతి దక్షిణదిశలనుండి మూడుపాయలుగా వచ్చు అమెరికనుసేన ముందు చికగాఫ్‌లోని శత్రుసేన ఎక్కువకాలము నిలువజాలదని రాయిటరు ప్రత్యేకవిలేఖరి కూడ అభిప్రాయపడుచున్నాడు.

మద్రాసులో వ్రతాచారిశిబిరం

చెన్నపురి, మే 29:—

శ్రీ బులుసు సాంబమూర్తిగారు నిన్న సాయంత్రం త్యాగరాయనగరు హిందీ ప్రచార భవనంలో ఆంధ్రవ్రతాచారి శిబిరాన్ని ప్రారంభించారు. కార్యదర్శి సంజీవకామత్‌గారు ఆంధ్రులు వ్రతాచారి ఉద్యమములో హెచ్చు ఉత్సాహం చూపించవలెనన్నారు శ్రీ సాంబమూర్తిగారు ఉద్యమస్థాపకులైన దత్తుగారి ఆదర్శాలను ప్రశంసించారు.

శ్రీ సేతి సుబ్రహ్మణ్యంగారు డ్రిల్లుస్థాపక పాఠశాలల్లో యీ ఉద్యమాన్ని వ్యాప్తి చెయ్యవలెననీ, బెంగాలీ పాటలకు, ఆటలకు స్త్రీడ్డి అనుకరణగ మక్కికి మక్కిగాక, ఉద్యమోద్దేశ్యాలకు భంగంలేకుండ స్వతంత్రంగా ఉద్యమాన్ని ఆంధ్రదేశ పరిస్థితులకు అనుగుణంగా, ప్రజలకు అభిరుచి కలిగేటట్లుగా తీర్చి దిద్దవలెనని శ్రీ గరిమెళ్ల సత్యనారాయణగారు పాటలు వ్రాసేందుకు తగినవారనీ చెప్పారు.

శ్రీ తోపల్లె రామమూర్తిగారు వ్రతచరుల ధర్మాలను చెప్పినమీదట ప్రదర్శనానంతరం శ్రీ మనవాళిచోదరిగారి వందనాలతో సభ ముగిసింది.

కడప జిల్లాలో ధాన్యం రవాణా సౌకర్యాలు

కడప, మే 25:—

ఈ జిల్లాలో సమస్త ధాన్యములు ఒక గ్రామమునుండి మరియొక గ్రామమునకుగాని ఒక తాలూకానుండి మరియొక తాలూకాకుగాని ఎవ్వరి అనుమతిలేకుండా తీసుకొని పోవచ్చునని యు, ఇతరదరకు ఇందు విషయమైయుండిన నిర్బంధము లన్నియు తొలగింపబడినవనియు ప్రభుత్వమువారు సడలించియున్నారు. ఈ జిల్లానుండి వేరు జిల్లాకు ధాన్యము మాత్రము పోసుకొనుచు జిల్లాపోలీసు ఎచ్చటకైనను తీసుకొని పోవచ్చును. (స్వ. వి.)

స్థానిక వార్తలు

ఉద్యోగుల మార్పులు

మదరాసు, మే 29:—

టి. యస్. రామలింగయ్యగారు, లోకలు అడ్మినిస్ట్రేషనుకు అసిస్టెంటు సెక్రటరీ జూను 1 నుండి 1 నెల నెల పొడింగబడిరి.

సబు జడ్జిలు మునసబులు మార్పు

ఈదిగువ పేర్కొనబడినట్లుగా ప్రకటింపబడినవి:—

ఉన్నవ వెం. సుందరరావుగారు, రాజోలు నుండి తణుకు అడిషనలు మునసబుగ మార్చబడిరి.

బి. భాస్కరరాజుగారు రాజోలు జిల్లా మునసబుగ నియమింపబడిరి.

టి. హెచ్. యం. సదాశివయ్యగారు రేపల్లి నుండి తెనాలి అడిషనలు జిల్లా మునసబుగ మార్చబడిరి.

కస్తూరి సుబ్బారావుగారు రేపల్లి జిల్లా మునసబుగ మార్చబడిరి.

జె. లింగయ్యగారు రేపల్లి అడిషనలు మునసబుగ నియమింపబడిరి.

డి. సుబ్బారావుగారు కనిగిరి జిల్లా మునసబుగ నియమింపబడిరి.

దస్తగిరి మోహిఉద్దీను సాహేబుగారు సోంపేట మునసబుగా నియమింపబడిరి.

కె. సుబ్రహ్మణ్య చౌదరిగారు ఒంగోలు నుండి బళ్లారి అడిషనలు మునసబుగ మార్చబడిరి. యు. వారాయణరావుగారు వారి స్థానే ఒంగోలులో నియమింపబడిరి.

సి. డి. తొలసిరామ పెండల్యారుగారు కాకినాడ సబుజడ్జిగను, ఎం. కన్నబాబుగారు అమలాపురం సబుజడ్జిగను, వి. ఎన్. దీక్షితులుగారు రాజమండ్రి సబుజడ్జిగను, సి. భాస్కరరెడ్డిగారు విశాఖపట్నం సబుజడ్జిగను, ఇ. నాగభూషణంగారు విశాఖపట్నం అడిషనలు సబుజడ్జిగను, పి. ఎస్. చంద్రశేఖరయ్యరుగారు వేలూరులోను, ఎం. ఎస్. రామానుజయ్యంగారు చిత్తూరులోను సబుజడ్జిలుగను నియమింపబడిరి.

ఆహారపదార్థాల దిగుమతి

మదరాసు, మే 28:—

ఉత్తర హిందూస్తానంనుండి రప్పింపబడిన కాయధాన్యముల సరఫరా ఏర్పాటులను చేయుటకు నల్గురు డిస్ట్రిక్టుకలక్టరులను ప్రభుత్వంవారు రిపెష్టను ఉద్యోగులుగ నియమించిరి. వీరు విశాఖపట్నం, బెజవాడ, మదరాసు, గుంటకలు పూర్లలోనుందురు. ఈ సరకు జూను రెండోవారంలోగా రాగలదని తెలియుచున్నది.

టోలుగేట్ల రుసుం ముజరా

మదరాసు కార్పొరేషనువారికి చట్టం ప్రకారం యిచ్చే టోలుగేటు ముజరాద్రవ్యం రూ 1, 03, 863 లు, కాక యీయేడు మరో రూ 1, 62, 789 లు, యివ్వబడునని ప్రభుత్వంవారు తెలియజేసిరి.

లోకలుబోర్డులకు అదనంగా యిచ్చే ద్రవ్యంగూర్చి మున్ముందు ప్రకటించబడును.

ఎ. ఆర్. పి టెస్టు ప్రాక్టీసు

సోమవారం 31 వ తేదీ ఉదయం 6 గం. నుండి 8 గం. లోగా మదరాసులో అర్ధగంటసేపు ఎ. ఆర్. పి. ప్రాక్టీసు జరుగును.

బియ్యం దుకాణాలు

మదరాసులో కృష్ణాంపేట యందొకటి తిరువతీశ్వరంపేటయందొకటి, మరి రెండు బియ్యందుకాణాలను నేడు కలక్టరుగారు తెరచిరి.

31 వ తేదీ సోమవారం రాత్రి 8 గంటలకు శ్రీ కందస్వామివారి దేవాలయమునందు పుష్ప నాగవాహన పుయ్యాల సేవ పుష్ప అలంకారసేవ, మేళకచ్చేరి, కాలక్షేపము. జరుగును.

బాలకృష్ణమొదలియారు మైలాపూరులో గత ఫిబ్రవరి 24 వ తేదీని 3/4 గంటవంట చెరుకును కంట్రోలు ధర కంటె ఎక్కువ ధరకు 8 అణాలకు అమ్మిన నేరమునకై మూడవ రాజధాని మేజిస్ట్రేటు శ్రీ ఏ. జయరామనాయుడుగారు ముద్దాయికి రూ 100 జరిమానా విధించిరి.

దాకపోకలు

మదరాసు పోర్టుట్రస్టు అధ్యక్షుడు జి. ఆర్. ఆరంస్ట్రాంగ్ కేప్టెన్ ఎ. టి. బి. హార్వెగార్లు నిన్నరాత్రి ఉదకమండలమునకు వెళ్లిరి.

ఆంధ్ర విజ్ఞానసమితి

పైసమితి యాజమాన్యమున సమితి భవనమునందు ఆదివారం 30 తేది సాయంకాలం 7 గం "తెలుగు నాటకములు-రంగస్థలము" అను విషయముపై శ్రీయుత నుల్లాది విశ్వనాథకవి రాజుగారు ఉపన్యసింతురు. శ్రీయుత గూడవల్లి రామబ్రహ్మంగారు అధ్యక్షత వహింతురు.

దిటిన్యూ విడుదల

పి. యస్. సుందరమయ్యగారు, వేలూరు జైలులు నుండి ఆరోగ్యము సరిగ లేనందున విడుదల చేయబడిరి.

కోటిరెడ్డిగారి పెరోలు

కడప, మే 27:—

శ్రీ కె. కోటిరెడ్డి, ఎం. ఎల్. ఏ. గారి పెరోలు మరల రెండు వారములు పొడిగింపబడినది:— (స్వ. వి.)

ప్రాణశక్తి

క్షీణించిన వీర్యశక్తిని పెంపొందించును. నరములకు పటుత్వమును కండపుష్టి నిచ్చును.

మెదడు పనిచేయువారికి ఆత్మమిత్రము.

మలబారు ఫార్మసీ, మద్రాసు.

మీ గుండెలోగల మైత్రమును ప్రకోపించుము

రసభస్మమును వాడ నవసరము లేదు. మీ పడక నుండి బలముతోను ఉత్సాహముతోను దుముకగలరు

ప్రతిదినము మీ లివరులో నుండి రెండు పింటుల మైత్రరసము ప్రేగులోనికి ప్రవహించుచుండవలెను. ఈ మైత్రరసము ధారాళముగా ప్రవహింపనియెడల, మీరు తిన్న ఆహారము జీర్ణము కాదు. అది ప్రేగులోనే మిగిలిపోవును. అందువల్ల విరేచన బద్ధకం మేర్పడును. దేహమంతయు విషమయమై నీరసము నిస్సత్తువ యేర్పడి ప్రపంచము దుర్భరముగా దోచును.

భేదిమందులు తాత్కాలిక సుఖమునే కలిగించును. ప్రేగులు కదిలినంత మాత్రమున అస్వస్థత లొలగిపోదు. ఈ రెండు పింటుల మైత్రరసము లివరులో నుండి ప్రేగులలోనికి ధారాళముగా ప్రవహించుటకు కార్టర్సు మాత్రలు ఉపకరించును. అందువల్ల మీరు మంచి చురుకుదనము కలుగును. ఇవి నిరపాయకరమైనవి. నెమ్మదిగా పనిచేయును. అయినను మైత్రరసప్రవాహమునకు అద్భుతముగా పనిచేయును. యెరుపు ప్యాకేజి మీద కార్టర్సు లిటిల్ లివర్ పిల్స్ (Carter's Little Liver Pills) అను పేరు గమనించి కొనుడు. ఇతర నుండలను వాడవద్దు.

CARTER 37

నెరసిన వెంట్రుకలు

పోగొట్టుకొనుడు

"వివలైన్ హైరాయిలు" (రిజిష్టర్డు)



వెంట్రుకలు యింకనెరవినా సరే, అమూలాగ్రంగా వళ్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా డాక్టర్లచే వాడబడి సిఫార్సుచేయబడినది. రంగుచేయడం మాని వెయ్యండి. నేటినుంచే వివలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు కొంటే పోస్టేజి ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో, 286, చైనాబజారురోడ్డు, మద్రాసు. స్టాకిస్టులు:—సి. జే. సేఠ్, 2, బందర్ వీధి, మద్రాసు, న్యూ స్ట్రీట్, తిరుపతి

క్రొత్త జీవితము

అతిమూత్రవ్యాధుల నుండి విముక్తి

అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీ క్రొత్త విధానమువల్ల సంవత్సరములకొలదిగా అనుభవించిన బాధను మర్చిపోదురు. డయాబెటిక్, 20 వత్సరాబ్దపుకొప్ప పరిశోధన. అది సుప్రసిద్ధవైద్యులచేసిఫార్సుచేయబడినది. శారీరత్మ్య గరిమను (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరములేకుండ చక్కెరను తగ్గించును

అన్నిచోట్లను మంచి కెమిస్టులవద్ద దొరకును.

DIAMELIN FOR DIABETES

లోకల్ డిస్ట్రిబ్యూటర్లు: అప్పా అండ్ కో, యెస్ప్లనేడ్, మద్రాసు.

అనేక విషయములుగల ఉచిత క్యాటలాగునకు దయచేసి మనుకు, పోస్టుబాక్సు, నెం. 55, ఢిల్లీకి వ్రాసుకొనుడు.



డిస్ట్రిబ్యూటర్లు: ఈశ్వర ఫార్మసీ, బో. బా. 127, మద్రాసు.

పోలీసువారిపై దౌర్జన్యం

మూజేరులో అరెస్టులు

బందరు, మే 27:—

బందరు చల్లపల్లి రోడ్డులోయున్న పాతమూజేరు గ్రామస్థుడు కమ్మెల రాఘవేంద్రరావు గారు, తన గ్రామములోనున్న ఇటుక ఆవములోనుండి ఇటుకలను తీసుకొనిపోకుండ ఎ. ఆర్. పి. సి. 144 క్రింద వుత్తర్వుల తన కక్షిదారులపై నిష్పంనమని పిటిషను పెట్టిరి. ఆ పిటిషన్‌లోని విషయములను విచారించుటకు 25-5-43 వ తేదీన చల్లపల్లి పోలీసుస్టేషన్ హెడ్ కానిస్టేబిల్ యం. సూర్యనారాయణ మరొక సివిలు గార్డుతో మూజేరు వెళ్లి ఉభయపార్టీలను మందలించి తగాదాపడరాదని చెప్పవచ్చిరి. రాఘవేంద్రరావు ఎదుట పార్టీవారు బలము చేకూర్చుకొని సూర్యనారాయణను, సివిలుగార్డును రాఘవేంద్రరావు పార్టీవారిని కొట్టిరనియు, రాఘవేంద్రరావుకు సివిలుగార్డు మొదలగువారికి గాయాలు తగిలి అవనిగడ్డ ఆస్పత్రికి పంపబడిరనియు, వార్తరాగా బందరు సర్కిల్ పోలీసు ఇన్‌స్పెక్టరుగారును, చల్లపల్లి సబు ఇన్‌స్పెక్టరుగారును పోలీసు బందోబస్తుతో మాజేరు వెళ్లి 13 రను అరెస్టుచేసి అవనిగడ్డ సబుజైలుకు రిమాండు చేసినటులను తెలియుచున్నది పోలీసువారు కేసును వాకబు చేయుచున్నారు. (స్వ. వి.)

కృష్ణాజిల్లా బోర్డు-సవరణ

బందరు, మే 27:—

ది 25-5-43 వ తేదీన ఈ పత్రికలోని మూడవ నేటీలో కృష్ణాజిల్లాబోర్డు ఉపాధ్యాయుల తగ్గింపు నిరాకరింపబడునదే శిక్షకక్రింద ప్రచురించిన వార్తలోని విద్యార్థన్ను 4½ నుండి 7½ పైసలకు హెచ్చు చేయబడెననియు, 4½ పైసలకు గాదనియు పాఠకులు గ్రహించ కోరబడుచున్నారు. విద్యార్థన్ను హెచ్చుదలవల్ల ప్రాథమిక విద్యకు ప్రతిసం॥ ము అదనపు రాబడి ఒక లక్ష వచ్చును.



శ్రీ దండమూడి రాజగోపాలరావు గారు, వుయ్యూరు రాజుగారు

ఉదక మండలంలో యోగ వ్యాయామ బలప్రదర్శనం

ఉదకమండలం, మే 25:—

శ్రీ విజయనగరము మహారాజాగారి అధ్యక్షతన సాయంత్రము 7 గంటలకు లాలీ యినిస్టిట్యూటులో ఒక గొప్ప వ్యాయామ ప్రదర్శనము జరుపబడెను. ప్రదర్శనమునకు పెద్ద ప్రముఖులు విచ్చేసిరి.

హిందూ దేశమంతా పర్యటనము చేసి పెద్ద ప్రముఖులచే బహుమతులు, యోగ్యతా పత్రములనుబడసి ప్రఖ్యాతిగాంచిన (వ్యాయామసింహ) ప్రొఫెసర్ దండమూడి రాజగోపాలరావుగారిని ఉయ్యూరుకుమార రాజాగారు ఉదకమండలము తీసుకువచ్చి ప్రదర్శన మిప్పించిరి. ప్రదర్శనములో యోగాసనములు, షట్‌క్రియలు, అంటే 22½ అడుగుల గుడ్డను మింగి మరల వైబకుతీయుట, మూడు గ్లాసులనీరు త్రాగి వైబకుతీయుట మొదలైనవి ఆరుపీసముల గొలుసును త్రెంచుట, కండరములను పెంచుట, 2 నిముషములసేపు నాడి ఆపుట ప్రదర్శింపబడెను. మనిషిపలు డాక్టరుగారు పరీక్షించి నిజంగ నాడి ఆగినదని చెప్పిరి. శ్రీ గోపాల్‌గారు జూలైనుంచి కోయంబత్తూరులో యోగ వ్యాయామశాల నెలకొల్ప బోవుచున్నారు.

శ్రీ గోపాల రావుగారికి అధ్యక్షులు 116 రూపాయిలు ఉయ్యూరు రాజాగారు రజతపాత్ర మిగతవారు రెండుమందులు రూపాయలు ఇచ్చి సత్కరించిరి. (బ. వి.)

గుంటూరులో అరెస్టు

గుంటూరు, మే 27:—

నిన్న సాయంకాలము సి. ఐ. డి పోలీసువారు పాత గుంటూరు నివాసియైన రేమగిరి రావును (విద్యార్థి) అరెస్టుచేసిరి. ఇతనిఇల్లు 25 వ తేదీ పోలీసువారిచే సోదా చేయబడెను. మళ్లీరు గుంటూరులో ఈవారము అరెస్టు చేయబడినవారు యేడుగురు. ఇంకను పోలీసువారు విచారణ సలుపుచున్నారు. (స్వ. వి.)

నూలుధర పత్తిధరపై ఆధారపడియుండాలి

మిల్లుయజమానులే నూలుధరలు పెంచుతున్నారు

చేనేత పారిశ్రామికసంఘ కార్యదర్శి ప్రకటన

నిడుబ్రోలు, మే 25:—

చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘ సాధారణ కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారి పిట్లు వ్రాయుచున్నారు:—

ఈ యుద్ధానికి పూర్వం రు 4 లకు అమ్మబడిన 20 నెంబరు పదిహానులకట్ట నూలు ఇప్పుడు రు 30 లకు అమ్మబడుచున్నది. నూలుధరలు సర్వసాధారణముగా పత్తిధరమీద ఆధారపడి వుండాలి. కాని యీమాత్రాన్ని అనుసరించి నూలుధరలు పెరగడంలేదు. యుద్ధాన్ని సాకుగాపెట్టుకొని మిల్లుయజమానులు గుంజుతున్న విపరీత లాభాలే యిందుకు కారణం. ఈ క్రింది అంకెలే యిందుకు నిదర్శనం.

	యుద్ధానికిపూర్వం	ఇప్పుడు.
పదిహానుల పత్తి	రు 2-8-0	7-8-0
మరలో నూలు తయారుచేసే టందుకు చార్జీలు	రు 1-9 0	2-15-6
నె 20 రు 10 పా॥ల గిట్టుబాటుధర	రు 4-1-॥	10-7-6
నె 20 రు 10 పా॥ కట్టనూలు	రు10-7-6	

గిట్టుబాటూవుంటే, మార్కెట్టులో రు 30 లకు అమ్మబడుతూవుంది. నూలుధర కనీసగుణముగా చేనేతబట్ట ధర పెరగవలసివుంది. కాని బట్టధర అలా పెరగడంలేదు. యుద్ధానికి పూర్వము నె 20 రు. 50" +7 గజముల చాపు ఒకటి రు 2-4-0 లకు అమ్మబడెను. అదేరకము చాపు యిప్పుడు రు 6-12-0 లకు అమ్మబడుచున్నది ఈ చాపును నేయుటకు వాడబడిన నూలు కిమ్మన్నదు, యీచాపు అమ్మకంధరకు సరిపోవుచున్నది. ఈవిధంగా చేనేత పారిశ్రామికుడు కూలిలేకుండా కడుపుకాల్చుకొని పనిచేస్తున్నాడు.

ప్రభుత్వమువారు స్టాండర్డుబట్ట చౌకచేతి నేతబట్ట అనే మిషతో నూలుధరల సమస్యను కప్పిపుచ్చుతున్నారు. ప్రభుత్వంవారు ప్రకటించుచున్నటుల స్టాండర్డుబట్ట చౌకగవుండినను, ప్రజాసామాన్యం అందరికి సరిపోవునంత వుండదు.

ప్రభుత్వ కర్తవ్యం

గనుక, బట్టల ధరలు, తద్వారా నూలుధరలు తగ్గడం కేవలం కల్ల. ప్రభుత్వమువారికి నిజంగా ప్రజాసామాన్యమునకు చౌకబట్ట అందజేయాలనే తలంపు వుండి వుంటే, నోరులేని కోట్లకొలది చేనేతపారిశ్రామికుల కడుపుకు తిండి కలుగచేయాలంటే కోటీశ్వరులైన కొద్దిమంది మిల్లుయజమానుల విపరీతలాభాలను అరికట్టే దానికి సంకోచించక, పత్తిధరల నాధారము చేసుకొని వెంటనే నూలుధరలను కంట్రోలుచేయుట ప్రభుత్వమువారి ధర్మం కంట్రోలుధరలకు నూలును చేనేతపారిశ్రామికులకు చేనేత సహకారసంఘముల ద్వారా అమ్మించవచ్చును.

వెనుకొండ ఆర్డినెన్సు కేసుల మాఫీ

వెనుకొండ, మే 26:—

ఈయూరి గగనమహల్ పై భాగమున నున్న డిప్యూటీ యిన్‌స్పెక్టరుగారి ఆఫీసు తగులబెట్టిన కేసుయున్ను, యీ తాలూకా కొత్తకోట గ్రామమునందు ఫారెస్టు బంగళాను తగులబెట్టిన కేసుయున్ను, యీ డివిజన్ డి॥ కలె॥ శ్రీ వి. ఆర్. కృష్ణస్వామి అయ్యర్ యం. ఎ. గారు స్పెషలు మేజస్ట్రేటు హోదాలో ఆర్డినెన్సు కేసులుగా విచారణచేసి, పై రెండుకేసులలోను ముద్దాయిలపై ఛార్జీలు పెట్టిరి. వీరు మద్రాసుకు మార్చబడినందునను, క్రొత్తగా కలెక్టరుగారు పై కేసులను విచారణ చేయుటకు అధికారము లేనందువల్లను, పైకేసు పైళ్లు అనంతపురం డివిజన్ డిప్యూటీ కలెక్టరుగారి కోర్టుకు మార్చబడినవి. (స్వ వి.)

పోలీసులను ఎదిరించినందులకు శిక్షలు

మదనపల్లి, మే 26:—

భీజేపల్లి చెంగడు పురి అయిదుగురు పోలీసులను యెదిరించి అరెస్టయిన మనిషిని తప్పించినందులకు పై వారి కొక్కొక్కరికి 6 మాసములు కైదు శిక్ష మదనపల్లె సబు డివిజనలో మేజస్ట్రేటుగారు విధించిరి.

పోతపోలు పంకటప్ప రాటకొండ నీరు అనువారలు కల్తీచేయబడిన పాలను విక్రయించినందులకై మదనపల్లె సబ్ మేజస్ట్రేటుగారు రూ 20/-, రూ 25/- జరిమానాలను విధించిరి.

భాణేమియ్యా, లక్షితర 18 మంది కలిసి అను యూరిలో లూటీచేసినందుకై ఒక్కొక్కరికి 18 మాసములు కైదు శిక్ష డివిజనల్ మేజస్ట్రేటుగారు విధించిరి. (స్వ. వి.)

ఆంధ్రదేశ వార్తలు

తెనాలి

మే 27:—వీరాల వాస్తవ్యులు చింతలపాటి వంకటేశ్వర్లుగారి కుమారుడు చి॥ మహాదేవశాస్త్రికిని ఈవూరి జోస్యుల ఆంజనేయులుగారి జ్యేష్ఠపుత్రిక చి॥సౌ॥ వెంకట సుబ్బలక్ష్మికిని వివాహము రామలింగేశ్వర పేటలో కన్యాదాత గృహమందు నిన్న వుదయం అతివైభవముగా జరిగెను. (ఉ. వి.)

చాగలమర్రి

మే 25:—ఈ తేదీ యీ గ్రామమున శ్రీ శారదాప్రసన్న విద్యాపోషక సంఘము వారు స్థాపింపనున్న శారదాప్రసన్న బీద విద్యార్థి శరణాలయమునకు గాను యీ పుర వైశ్యప్రముఖులను ఆర్యవైశ్య సంఘాగ్రగణ్యులను శ్రీ తొమ్మండ్రు సుబ్బయ్యశెట్టి గారు నిర్మించుచున్న శాశ్వత కట్టడమునకు శ్రీ కిర్నూలు జిల్లాకలెక్టరు యం. శేషాద్రి ఐ. సి. యస్. గారు పునాదిరాయి వేసిరి. జిల్లాలోని ప్రముఖులు పలువురు హాజరై శరణాలయమునుగూర్చి యుపన్యసించుచూ సుబ్బయ్యశెట్టి గారి ఔదార్యమును నుతించిరి. (స్వ. వి.)

తిరుపతి

మే 24:—కర్నూలు జిల్లాజడ్జి శ్రీ ఆర్. శివ రామకృష్ణన్ ఐ.సి.యస్. గారు నిన్నటిదినం తిరుపతి సంస్కృతకళాశాల భవనములో తమ సహోదరియైన శ్రీమతి రాధాబాయియు. ఎ. గారిని తిరుచినాపల్లి పోస్టాఫీసు సూపరింటెండెంటైన శ్రీ యల్. కె. నారాయణస్వామి గారికిచ్చి వివాహమహోత్సవము జరిపిరి. అనేకమంది బంధుమిత్రులు వచ్చియుండిరి. సాయంత్రము జరిగిన విందుకు పురప్రముఖులు అనేకులు వచ్చియుండిరి. (స్వ. వి.)

వెనుకొండ డివిజన్ ఫామిన్ రిలీఫ్ కమిటీ

వెనుకొండ, మే 26:—

ఈ తాలూకా బుక్కపట్టణమునద్ద ఫామిన్ పనులు జరుగుచున్నవి. సుమారు 6000 లకు పైగా కూలీలు పనిచేయుచున్నారు. ప్రభుత్వమువారు యిచ్చు కూలీగాక, ప్రజల నుండి విరాళములు వసూలుచేసి కూలీలకు సహాయముచేయు నుద్దేశముతో యీ డివిజన్‌లో ఈ క్రిందివారొక సంఘంగ ఏర్పడిరి (1) రావుసాహెబు శ్రీ రొద్దం రాజారావు బి. ఎ. బి. ఎల్. (2) రావుసాహెబు శ్రీ దొంతి భీమయ్యశెట్టి (హిందూపురం) (3) శ్రీ టి. జయకీర్తి (4) శ్రీ కె. వెంకటశేషయ్య (హిందూపురం మునిసిపల్ చైర్‌మెన్) (5) ఖాన్ బహదూర్ బుడాన్ సాహెబు బహద్దూర్ (హిందూపురం) (6) వెంకటగిరియప్ప (దొడ్డఘట్ట) (7) కె. వెంకటప్ప (8) జనాబ్ యస్. మస్తాన్ సాహెబు (వెనుకొండ పం॥బో॥ ప్రెసిడెంటు) (9) శ్రీ పి నాగిరెడ్డి, (10) కె. సంకప్ప, (11) వి. నరసింహారెడ్డి. పై తెల్పిన మెంబర్లలో నేటి దినము తాలూకాఫీసు నందు సమావేశమై శ్రీ రొద్దం రాజారావుగారిని ప్రెసిడెంటుగను, శ్రీ పి. నాగిరెడ్డిగారిని సెక్రటరీగను ఎన్నుకొనిరి. (స్వ. వి.)

తిరుపతి గంగమ్మజాతర మరల ఆగిపోయింది

తిరుపతి, మే 27:—

తిరుపతిలో కలరావల్ల మొన్నటిదినము కొందరు చనిపోయినందున తిరుపతి సబ్ మేజిస్ట్రేటుగారు మరల గంగమ్మజాతరను నిషేధించుచు ఉత్తరవు గావించిరి. (స్వ.వి.)

రేపల్లె తాలూకా మహాజనసభ

రేపల్లె, మే 27:—

పై మహాసభ సమావేశం జూన్ 2 వ తేదీన రేపల్లెలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతన జరుగును. గుంటూరు జిల్లాబోర్డు స్పెషలు ఆఫీసరుగారు సభను ప్రారంభించెదరని ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ మోటూరు సత్యనారాయణగారు వ్రాయుచున్నారు.

చిత్తూరుజిల్లాలో ఆంధ్రసభల స్థాపన

కాళహస్తి, మే 26:—

రాయలసీమలో ఆంధ్రమహాసభ సంఘములను ఏర్పరుప అగ్రవైజరుగ నియమింపబడిన శ్రీ పి. లక్ష్మీనారాయణశర్మగారు ఈ నెల 30 వ తేదీ నుండి చిత్తూరుజిల్లాలో పర్యటన మొనర్చెదరు. (ఉ. వి.)

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మే 29:—		1-0 గం
పవరను 1-కి	(టోకు ధర)	56-0-0
పవరను 1-కి	(చిల్లర ధర)	56-4-0
పెట్లా బంగారు	(తులం)	79-0-0
గోల్డు మూసా తులము 1-కి		78-4-0
సీమ వెండి తులము 100-కి	(రెడి)	118-0-0
వెండి తులం	1-కి	1-5 0

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, మే 29:—

(531 పౌండు బాగ్ 1-కి ఎక్సు పోస్టాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్‌పప్పు	ఆఫీసురకం	
,, ,, ,,	91-8-0	94-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి	చెక్కురకం	182-0-0
ఎక్స్‌పెల్లర్	స్టాకులేదు	
పెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి		18-0-0
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు బర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం		225-0-0

చక్కెర

కాన్పూరు	44 8-9	44-12-9

విదేశధరలు

లండను వెండి బంగారు

లండను, మే 28:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
బౌన్సు బార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండన్ సత్తురేకులు

లండను, మే 28:—

	వెనుకటి ధర	నేటిధర
ఇంగ్లీషు సత్తురేకులు (ఇంగాట్సు)		
,, ,, పౌ	261¼	261¼
మలాంచేసిన డోరియారేకులు (యఫ్. ఒ. బి. బొంబాయి) పౌ	25⅞	25⅞

లండను మారకము

లండను, మే 28:—

తంతెమీద	కడపటి ధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
,,	4.03¼	4.03¼
,, మాడ్రిడ్	40.3	40.3
,, మాంట్రీల్	4.48/4.47	4.48/4.47
,, బరన్	17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కొ)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

లండను ధాన్యాలు

లండన్, మే 28:—

	వెనుకటిధర	నేటిధర
అవిశెగింజలు టన్ను 1-కి	మే - జూన్	
,, ,,	22-10-0	22-10-0
అవిశెగింజలు బొంబాయి (లండన్)		
,, ,, నామకం పౌ	38-10-0	38-10-0
అవిశెగింజలు కలకత్తా టన్ను 1-కి		
,, ,,	32-15-0	32-15-0
కుసుమగింజలు ,,	34-0-0	34-0-0
ఆముదపు గింజలు		
,, బొంబాయి	40-0-0	40-0-0
,, కలకత్తా	40-0-0	40-0-0

కోరమాండలు వేరుసెనగపప్పు

మరతో జలిచింది టన్ను 1-కి		
పశ్చిమ కోస్తాసరకు	పౌ 43-0-0	43-0-0
తూర్పుకోస్తాసరకు	పౌ 42-10-0	42-10-0

అవిశెనూనె లండన్ మార్కెటు

అవిశెనూనె (చమురుమాత్రం) లండన్ హండ్రెడ్ వెయిటు)	46/6	46/6

రైళ్ల రాకపోకలు

సెంట్రల్ యం. యస్. యం. రైల్వే		
బండ్ల పేరు	బయలుదేరువేళ	వచ్చువేళ
కలకత్తా మెయిలు	సా. 5 20	ఉ. 8 50
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ. 7 40	రా 7 35
కుర్దారోడు ప్యాసింజరు	రా. 7 40	ఉ. 12 10
నాల్తేరు ప్యాసింజరు	ఉ. 8 50	రా. 7 15
బొంబాయి మెయిలు	సా. 6 35	ఉ. 6 40
,, ఎక్స్‌ప్రెస్	ఉ. 7 30	సా 7 50
రేణిగుంట ప్యాసింజరు	—	ఉ. 9 50
బెంగ్లూరు మెయిలు	రా. 8 15	ఉ. 6 20
బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్	మ. 10 35	మ. 4 40
బెంగ్లూరు ప్యాసింజరు	ఉ. 6 0	రా. 10 0
బెంగ్లూరు ప్యాసింజరు	రా. 9 5	ఉ. 6 0
అర్కోణం ప్యాసింజరు	సా. 5 30	—

యస్. ఐ. రైల్వే సెంట్రల్		
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా. 8 0	ఉ. 6 55
మల-కొ. ఎక్స్‌ప్రెస్	రా. 7 10	ఉ. 7 18
ఎగ్మూరు		
ఇండోసీలోనుఎక్స్‌ప్రెస్	రా. 8 15	ఉ. 7 40
షెనోయ్‌టప్యాసింజరు	ఉ. 6 20	రా. 7 25
మధుర పార్సెల్ ప్యాసిం	రా. 10-45	ఉ. 6-45
కాస్డులైను		
తిరువినాపల్లి ఫా॥ ప్యా॥	—	సా. 4 0
తిరువేంద్రంఎక్స్‌ప్రెస్	రా. 7 30	ఉ. 7 5
నెనుమోర్కొటి ఫా॥ప్యా॥	ఉ. 10 15	మ. —
బీచి		
కంజీవరం ప్యాసింజరు	సా. 5 55	ఉ. 9 24

చావుకు సిద్ధమైనవానిని రక్షించింది.

"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి

కాంగ్రెసుయొక్క సిఫార్సులు

"బాధపడినట్లైనవారి కందరికీ దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాను."

—కాంగ్రెస్, డబ్ల్యూ.

మరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యములగురించిగాని యెవరికైన సందేహమున్నయెడల వారు మహాజహాన్‌పూరులోని మా ప్రధానకార్యస్థానమునకు విచ్చేసి అన్నివిషయములలోను సందేహనివృత్తి జేసుకొనవలెను. (పబ్లిషర్)

కొలదికాలముక్రిందట పండిట్ తాహూర్‌దత్ శర్మ వైద్యభూషణునకు, భవాల్‌పూర్ నవాబుయొక్క మామగారగు ఖలీఫాహాయత్ మొహమ్మద్ ఖాన్‌గారికిని జరిగిన సంభాషణను "దేశ ఉపకారిక్," యిటీకల ప్రకటించిది. ఒక ముదలిగొల్లవాడు క్వెట్టాతిక్కొండలయందు వసించు మహాత్మ రత్నగిరి తనకు ప్రసాదించిన ఔషధమును పొరబాటున ఒకేసారి పుచ్చుకొనెననియు, దానిఫలితంగా అతడు మూడు వివాహములను చేసుకొనెననియు ఖాన్‌గారు శర్మాజీతో చెప్పెనట. కర్మాజీ ఆ మహాత్ముని దర్శించినదరు ఔషధముయొక్క ప్రక్రియను తెల్పుకొనగల్గెను. మేముకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి, నిరాశజెందిన వేలకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి.

దానిని వాడినవారు తమకు రెండుదినములలోనే సత్తువ, ఆరోగ్యము చేకూరినదని తెలియపర్చిరి. ఇంద్రియనష్టము, నపుంసకత్వము, వాలిపోవుట, ఆకలి లేకపోవుట, ఉబ్బసము, దగ్గు, కంటిపొర, రొమ్ముపడిశము, లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, అతిమూత్రము వగైరాలున్నూ, స్త్రీల ల్యుకోరియా వ్యాధికిన్ని రామబాణావలె పనిచేయును.

పి. ఆర్. జి. యస్. ఏ. ఎం. ఐ. యస్. యి., సూపరింటెండెంటు, పెరిగూడాం జాన్‌విల్లా (మద్రాసు) మహాశక్తిదాత వాడుటవల్ల నాటుమందులలో తనకుగల అపనమ్మకము పోయినదని తొకను 12 పా॥లు హెచ్చెవనియు తెలిపిరి. రంగూన్‌లోని కే. కే దత్తగారికి చిరకాలముగానున్న మూలవ్యాధిపోయెను. భోపాల్, రాజకోట్, బాల్యకండ్, యీ ఔషధము మరణించుచున్న యొకని ప్రాణమును కాపాడెనని తెలిపిరి. బరీలి యందలి ఆర్. యస్. గారికి అతిమూత్రవ్యాధి నిమ్మళించెను. ఆఫ్రికాలోని ఆర్. యస్. నందన్ గారు ప్రపంచమున దీనితో సమానమైన ఔషధములేదని వ్రాసిరి.

పైవారుగాక, కాశ్మీర్ యొక్క గవర్నరు, కే. బి. సి. హెచ్. కుషిమహమ్మద్, రాజాబహదూర్ ఆఫ్ కాలింపూరి స్టేట్, మొదలగువారు మహాశక్తిదాతను వేనోళ్ళపొగడియున్నారు. దాని ప్రక్రియమాపేరుతో ఇండియాగవర్నమెంటువద్ద రిజిస్టరుకాబడియున్నది.

తయారుచేయు విధము:— 20 తు॥ స్వచ్ఛమైన ఉక్కుపొడి, 1 తు. స్వచ్ఛమైన తెల్లనాభి, 1½ మాష భీమసేని కర్పూరము, ఘృతకుమారి రసములో కల్పినారి రోజు పిడకలతో పుకము చెయ్యవలెను. దానిని ఒక తులం హరతాళపర్కి, 1½ మాష భీమసేని కర్పూరముతో కల్పి నూరి మరల పైవలెనే పుకము చేయవలెను. మూడవసారి ఒకతులని సద్ధి చేసిన పాదరసము, 1½ భీమసేని కర్పూరము మాషచేర్చి నూరి నాల్గవసారి ఒక తు॥ స్వచ్ఛమైన గంధకాన్లుసారం, 1½ కర్పూర భీమసేని మాషచేర్చి పుకము చేయవలెను. మరల పైనాల్గువిధములు తిరిగి నాల్గేసిసార్లు చేయవలెను. అనగా మందును మొత్తము 16 సార్లు పుకము పెట్టవలెను. దానిని ఎండబెట్టి, సరిసరి "ఇంద్రబాణం" చేర్చి, ఒక ఇనుప పెనముమీద కాల్చి, "ఇంద్రబాణు" మనిని తీసివేసి, మందును మెత్తగానూరి, తిర్వాత ఒకకుండలో పెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి నాల్గుగూడలు లుంచిన వనుక తీసి ఉదయం ½ రతి, సాయంత్రం ½ రతి చొప్పున ఔషధమును రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవింపవలెను. ఇతర వివరములు తెలిసికొనగోరువారు రు 0-1-3 పోస్టు బిళ్లలు పంపుడు. 80 మోతాదులు (40 రోజులకు) రు 6-12-0 (ప్యాకింగు పోస్టేజి చెర్చి). విదేశములనుండి తెప్పించుకొనువారు ఆర్డరుతోపాటు 12 షిల్లింగులు మనియార్డరు ద్వారాగాని, లేక పోస్టలు ఆర్డరు ద్వారాగాని పంపవలెను.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd):
No. 407, Cawnpore (U. P.)

Our Branches: H O. Shahjahanpore, 2. Khari Baoli Delhi 3. Dashaswamedh Road, Benares.

మా ఔషధము పోలిన యితర నకలు మందులకు మోసపోకుడు.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

హెచ్చరిక

టీరోజ్ పబ్బుకు ప్రజాదరణ విస్తారముగ నుండుటచేత, కొందరు మాన్యు ఫాక్చరర్లు వారి పబ్బులకు అదే పేరుపెట్టి అమ్ముచున్నారు. వారు పేరుమాత్రమే అనుకరించగలరుగాని, టీరోజ్ టాయ్‌లెట్ పబ్బులోగల నాణ్యతనును తీసికొనిరాలేరన్న సంగతి జ్ఞాపకముంచుకొనవలెను. మీ అభిమానపు పబ్బును కొనునప్పుడు దాని మీద "BOSFA" "బోస్ఫా" ట్రేడ్ మార్కు, మరియు "Tearose" పేరును, బొసుగాచూచి కొనవలెనని మీ శ్రేయస్సు కొరకే సలహా నొసంగుచున్నాము.

డారా పి. మూస్,
మద్రాసు ప్రెసిడెన్సీ, కొచ్చిన్ కు ఏజంటు
43, బందరువీధి, మదరాసు.

—:జాతక ఫలములు:—

జనన తేదీ, జనన కాల ఘడియలు, ప్రస్తుత వయస్సులో 2 అరచేతుల ముద్రలు పంపినచో జాతకుని ఆయుర్భాగ్యములు; కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకుగాని, 1 సం॥రకు మూడవారి ఫలములకుగాని రు 1-4-0 అగును. ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము, (వయా) రేణుకు. తూర్పుగోదావరిజిల్లా.

గొప్పరకం గడియారాలు



5 సం॥లు గ్యారంటీ. క్రోమియంకేసు చేతిగడియారము రూ 15-8-0. గోల్డైన్ రూ 16-8-0 స్త్రీల వైజు రూ 18/- రోల్డుగోల్డు రూ 20/- రెక్టాంగ్యులర్ రూ 25/- 4 జాయల్సుల రోల్డుగోల్డు 10 సం॥లు గ్యారంటీ రూ 27/- ప్రశస్తమైనది రూ 30/- పోస్టేజి అణాలు 10/- ప్రత్యేకం ఏ రెంటికైగాని

"బోస్టన్" పాళీలు

బజారులో కొరకు ప్రశస్తమైన దేశీయపాళీలు. ఇండియా, బోర్నియోలకు సోల్ సెల్లింగ్ ఏజంట్లు: రామూ అండ్ సన్స్, మాటుంగా, బొంబాయి

రితు-దేని ప్రకారణంవల్లనైనా నిలిచిపోయిన ఋతుస్రావాన్ని 6 గంటలలో తిరిగి జేయుదుస్తుంది. రూ. 2/- సంతోషదకోరం—"ఉదయిని" నివారణకు సమర్థమైనది. భాగ్యవతికోరంకి రూ. 3/8. రౌతెలిరం రూ 2/- వి. పి. ఖ. 11 అధికం. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి. బదేశాలకు పంపబడును.
Kaviraj S. K. Chakravorty, F.D.S. (M. A.) Sirajgunj, Bengal.

ALL INDIA DIRECTORY
(IN ENGLISH)
A necessity for every ambitious dealer. Invaluable guide for trade with every Province and state of India. Contents: Addresses of 5 000 wholesale traders, manufacturers and produce of Principal towns, Markets for raw and manufactured goods. Notable trade centres. Advisory department profitable arts crafts, Papers & periodicals and valuable informations on many other useful subjects. PP 340 Rs. 2/12/-
COMMERCIAL SYNDICATE,
Chowk Mati (8) Lahore.
7 (2-79)

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి
ధన్వంతరము
మంచి బలమును కలుగజేయును
శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

ఆతంకనిగ్రహ మాత్రలు
సేవించి మీ యౌవనమును, సత్తువను, జీవశక్తిని కాపాడుకొనుడు. అర్థశతాబ్దమునకు మించి ప్రఖ్యాతిబడసిన ప్రశస్తమైన బలవర్ధకౌషధము. 32 మాత్రల డబ్బీ రూ. 1-0-0.
ఆతంకనిగ్రహ ఫార్మసీ
26, బ్రాడ్వే, మద్రాసు.
ఏజెంట్లు:-శ్రీనివాస మెడికల్ స్టోర్స్, బెజవాడ రాధాకృష్ణ మెడికల్ స్టోర్స్, ఏలూరు. ఆనంద ఫార్మసీ, మచిలీపట్టణము. ఆర్. వి. ఎస్. శర్మ బుక్ సెల్లరు, రాజమండ్రి.

రు 250 లు బహుమతి
మీ భార్యగాని, భర్తగాని యెంత కఠినహృదయులైనను, యీకవచం వాడిన, మీకు లొంగిపోదురు. దీనిని ధరించినవారికి, దువ్వగ్రహాల ప్రాబల్యంపోయి అన్నివిధాలయిన జబ్బులు, ఆపాయాలు, తప్పిపోయి, భాగ్యపరీక్షల్లోను, వ్యాజ్యాలలోను, సర్వీసులోను, లాటరీలోను జయం చేకూరుతుంది. అంతేగాక శత్రువులభయం వుండదు. సంతాప్రాప్తి కలుగుతుంది. ఒక రాగికవచం వెల రు. 1, 1-4-0 3 ఒకేసారి కొంటే రు. 3, వెండిది రు. 1-15-0, బంగారుది రు. 3-12-0 సెం. 5 స్పెషల్ రు. 5, పోస్టేజి అధికం.
మరా:—అది పని నెరవేర్చకపోయిన ఖరీదు వాపసుచేయబడును. ఇది బూటకమని ఋజువు చేయువారికి రు 2500 లు బహుమతి. 2 (2-79)
RISHI JOTISH ASHRAM,
(A. Pt.) PUTLIGHAR, AMRITSAR.

క్షమించండి—
అంతశ్శుచికి
ఆండ్రూస్
మీ శరీరాన్ని ఆరోగ్యంగా నుంచును.
ANDREWS LIVER SALT
ఆండ్రూస్ లివర్ సాల్ట్
అరోగ్యకర పానీయం—బలవర్ధక విరేచనకారి
యథార్థస్థితులవగా ఆండ్రూస్ లివర్ సాల్ట్ ప్రస్తుతం దొరకక్కపోవడం శోచనీయమైనవిషయం. అంతర్జాతీయపరిస్థితులు సక్రమపడ్డ వెంటనే అది దొరుకుతుంది.

సావర్కరుగారి జన్మదినోత్సవం

గౌ॥ శ్రీనివాసశాస్త్రిగారి ప్రశంస

మదరాసు, మే 28:—

హిందూ మహాసభాధ్యక్షులను వీర సవర్కరుగారి 61 వ జన్మదినోత్సవం నిన్న సాయంకాలంగోఖలేహాలులో జరుపబడెను. సి. ఆర్. పట్టాభిరామ సుగారధ్యక్షతన హించిరి. వేదపండితులు వేదపఠనంతోను, త్రిపురసుందర్మి జాతీయగీతముల పాటతోను సభ ప్రారంభమయినది.

అధ్యక్షులు లుపన్యసించుచు, హిందూ మతము బాగుగ వ్యాపించి దేవుడొకడే అను సందేశమును దశదిశల చాటవలెననియు భారతీయులందరు భారతీయులుగనే ఎంచుకోవాలిగాని హిందువులు ముస్లిములను నైమ్యములు కలిగి యుండరాదనియు తెలిపిరి. సవర్కరుగారి ప్రచారంవలన హిందూమతంలోని సహనభావం అందుకి బోధపడిందనిరి.

సవర్కరుగారి నభినందించుచు దీర్ఘాయురారోగ్యాభివృద్ధికి ప్రార్థనలు చేయుగోరునట్టి తీర్మానమును ఎ రంగనాథమొదలియారుగారు ప్రతిపాదించగ ఎస్. శ్రీనివాసయ్యరు, కె ఎస్. రామస్వామిశాస్త్రి, వి. మహాలింగయ్యరు, కృష్ణబాయినింబుకరుగార్లు బలపరచిన పిమ్మట గౌ॥ శ్రీనివాసశాస్త్రిగారు సవర్కరుగారు హిందూమహాసభా సభ్యునిగనాక, సవర్కరుగారి అభిమానిగా ప్రసంగించుచు ఇట్లు చెప్పిరి.

"ఇండియాలో నేటి పరిస్థితులలో హిందూ మహాసభవంటిది అవసరం. స్వతంత్రంగ నర్గయించగల సవర్కరువంటి దేశాభిమాని నాయకుడుగనుండి విశేషంగా సభ్యుల సంఖ్యగల మహాసంస్థ యీకాలంలో అవసరం. అట్టి సభకు ఏలేట సవర్కరుగారినే అధ్యక్షునిగ ఎన్నుకోవాలి. ప్రధానవ్యక్తిపైనే యిటువంటి సంస్థల శక్తిఆధారపడి యుండును. కాంగ్రెసుయొక్క బలం గాంధిమహాత్ముని తూచావిడువకుండ యిన్నివత్సరాలనుసరించుటలోనేగలదు. ఆట్లే జిన్నాలేని ముస్లిము లీగు ఎందుకు పనికిరాదు. భక్తిశ్రద్ధలు అనుభవంగల దేశాభిమానియను నాయకుడు సవర్కరుగారు. దేశసేవలో వారుపడినన్ని కష్టాలు యింకెవ్వరు పడలేదు. కావున వారినే మహాసభ అధ్యక్షునిగ ఎన్నుకొంటూ వుండాలనిరి." హిందువులు సైన్యంలోచేరి అనుభవం గడించాలని సవర్కరుగారుచేసిన సలహా చాలా బాగుందనిరి.

తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది. 'వీర సవర్కరుగారికి జేయను జయధ్వానాలతో సభ ముగిసింది.

పూనాలో పెద్ద సన్మానం

పూనా, మే 28:—

శ్రీ నృసింహ చింతామణి కేల్కర్ గారి అధ్యక్షతను పరశురాంభాయి కళాశాల బహిరంగస్థలంలో హిందూ మహాసభా నాయకులు సవర్కరుగారికి షష్టిపూర్తి జరిగింది. సవర్కరుగారికి రూ 1,22,912 ధనం సమర్పించారు. బొంబాయినుంచి రూ 41,500 వసూలైంది. ఇంకా 30 వేలు సమర్పిస్తామని వాగ్దానం జరిగింది.

సవర్కరు సమాధానం

సన్మానానికి సమాధానంగా సవర్కరుగారిట్లా చెప్పారు:—నేను తొలిరోజుల్లో తెలిపిన సంపూర్ణ స్వాతంత్ర్యమంత్రం యిప్పుడు రామమంత్రం అయిపోవటం సంతృప్తికరం. స్వాతంత్ర్య సాధనకు తిలక్ అస్తమయాత్పూర్వ పర్యంతమూ ఉద్యమం సక్రమమార్గాన్నే పోయింది. కాంగ్రెసుకు గాంధీగారి నాయకత్వం వచ్చాకే రాజకీయాల్లో మతాలు కులాలు వలిశాయి. గాంధీ ప్రోత్సాహంవల్ల ఖిలాఫత్‌తో ప్రారంభమైన ముస్లింల ఉద్యమం దేశవిభజనదాకా దేకింది.

హిందువులే హిందూదేశమును పాలించవలెను

ఏ కులానికిగాని కాంగ్రెసు ప్రత్యేక సౌకర్యాలు చూపియుండకుండవలసియుండెను. అంగువల్ల హిందువులకు అఖండ హిందూస్థానోద్యమం గత్యంతరమైంది. హైందవులు అధిక సంఖ్యాకులైన హిందూదేశంలో పరిపాలకులు హిందువులే కావాలి. వారే మాతృదేశదాస్య విముక్తికి పోరటం మహాభాగ్యం.

సైనికతత్వం

తుపాకులు, మందుగుండే రాజ్యాల గెలిపించింది గాని నాశం చేసింది గాని. అందువల్ల హిందువులకు గూడా తుపాకులు—సైనికతత్వాలు ఇవ్వాలి. హిందూదేశానికి హైందవజాతికి సంపూర్ణస్వాతంత్ర్యమే పరమావధి.

ఢిల్లీసభలో డా॥ ఖరేను అల్లరిచేశారు

ఢిల్లీ, మే 28:—

పైప్రాయి కార్యవర్గసభ్యుడు డా॥ ఖరే గారు నూతన ఉద్యోగస్వీకరణ అనంతరం సవర్కరుగారి షష్టిపూర్తి సందర్భంలో పాల్గొనటానికి దివాన్ హాలుకువచ్చారు సభానంతరం డా॥ ఖరేగారు ఉపసంహారవాక్యాలు చెబుతూండగా గాంధీటోపీలు ధరించిన కొందరు సభికులు సభనుంచి నిర్గమించారు. ఆయన కారెక్కుతుంటే కనిపించినంతవరకు రాజీనామానిమ్మని 'డా॥ ఖరేముర్దాబాద్' అనే కేకలు వేశారు. డా॥ ఖరే, కె జమ్నాదాస్ మెహతా, ఎన్. సి. ఛటర్జీగారలు సవర్కరుగారి గుణగణాలను ప్రస్తుతిస్తూ మాట్లాడారు. వసూలైన రూ 3,000 సవర్కరుగారికి పంప సభవారు నిశ్చయించారు.

నూలు కంట్రోలు

ఇండియా ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, మే 27:—

ఇండియా ప్రభుత్వమువారు క్రింది ప్రకటన గావించుచున్నారు.—

బొంబయిలో జూన్ 1 వ తేదీన స్టాండర్డ్ క్లాత్ సమావేశం జరుగుతుంది. అవగతరం నూలు, బట్ట కంట్రోలు పెడతామని ప్రభుత్వం నిన్న గావించిన నిర్ణయం సందర్భంలో పరిశ్రమదారుల సలహాల తీసుకుంటారు. ఆపై ఆలస్యంలేకుండా స్కీమును అమలుచేసి సాధ్యమైనంత త్వరలో కంట్రోలు పెడతారు. 1-4-43 తేదీన భారతప్రభుత్వము గావించిన ప్రకటనద్వారా ఉత్పత్తి హెచ్చించటానికీ, సహేతుకమైన ధరలకు వాడుకదార్లకు అందటానికి ప్రభుత్వం నూలు, బట్ట కంట్రోలు పెట్టదలచుకున్నారని తెలియపరిచారు.

వృత్తిధర స్థిరత్వం

అందుకోసం ముడి పత్తిధర స్థిరత్వం దాన్నిట్లు చూడవలసివచ్చిందని దానికోసం ఫార్వర్డ్ కాంట్రాక్టులను హెజ్జినిషేధించారు. హెజ్జికంటాక్టుల్లో 20-5-43 తేదీన బొంబాయి, కరాచీ మార్కెట్టులో వర్తకం ఆగిపోయింది. మిగిలినవి రద్దుచేసే చట్టము కేంద్ర ప్రభుత్వం ఆమోదించాడు ప్రకటించింది. ఇండియన్ కాటన్ కాంట్రాక్టులు బొంబయి మార్కెటులో మే డెలివరీకి రూ 565, జులై డెలివరీకి రూ 568, కరాచీలో వరుసగ రూ 58-1-6 (553/12) రూ 59-1-6 (563/6) సింధులో మే రూ 34½(328/2) జులై రూ 37½ (357/4) పంజాబు మే రూ 33 2-0 (315/10) జులై రూ 34-10-0 (329/14) బొంబయి, కరాచీ మార్కెట్లలో 20-5-1943 న ఉన్నవి. హైకోర్టులు అన్యాయమునిగాని, సమంజసముగాని ప్రభుత్వము అనదు. సరసమైన ధర రూ 550/- అని ప్రభుత్వసంకల్పం అందువల్ల మిల్లులు ఎగైరా వారు ఇంతకుమించి ధర ఇవ్వరాదు బెంగాల్ రూ 315, ఉమ్రా రూ 375, జరిల్లా 3/4 స్టేపిల్ రూ 550, 4 ఎఫ్. రూ 600, ఎక్స్‌ట్రన్ ఫారం రూ 660, తిన్నెవిలి రూ 635, కడుంగని రూ 655, సింధు రూ 725, సూరత్ రూ 750, గోవారాణి రూ 725, నందియాల రూ 685, కాంప్టారు రూ 740, కంబోడియా రూ 760, పంజాబ్ అమెరికన్ 289, ఎఫ్ రూ 760, ప్రాథమిక, టోకు మార్కెట్లలో డైరెక్టు కంట్రోలు ప్రభుత్వం పెట్టుకోవాలనే సంకల్పం లేదని తెలిసిందే వాడుకదార్లకు సరసమైన ధరలకు బట్టను అందజెయ్యటమే ఆశయం. ఇందుకు యెట్టి చర్య గైకొనటానికైనా ప్రభుత్వం సంసిద్ధులై యున్నారు.

భారతవాణిజ్యసంస్థల ఫెడరేషను

భారతవాణిజ్య పరిశ్రమల ఫెడరేషను రెండవ తేదీనగాక జూన్ 5 వ తేదీన బొంబయిలో శనివారం జరుగుతుంది. స్టాండర్డ్‌క్లాత్ కాన్ఫరెన్సుకు మోహన్‌లాల్ సాగారు దీని ప్రతినిధిగా వెడతారు పారిశ్రామిక పెద్దలు 4 వ తేదీన జబ్బు భీమా బిల్లును బొంబయిలో సమావేశమై చర్చిస్తారు.

భారతసేనలు ఉపయోగింపబడునా?

కరాచీ, మే 28:—

మధ్యప్రాచ్యానికి వెళ్లివచ్చిన రాయబారవర్గ సభ్యులలో ఒకడగు డా॥ కుంజ్రూ గారు మధ్యప్రాచ్యంలో ఉండే సేనల ధృతిని ప్రశంసించారు. ఐరోపాదాడిలో భారతీయ సైనికులను ఉపయోగిస్తారా అని అడిగినపుడు జాతిభేదాన్ననుసరించిగాని, రాజకీయాలను బట్టిగాని ఈ విషయములో ఎట్టి తేడా ఉండరాదని నా అభిప్రాయంఅని చెప్పారు. రాయబారవర్గ సభ్యులు మూడువారాలు ట్రిపోలీ, టోబ్రూక్, కైరో, మొదలైన చోట్లకుపోయి వచ్చారు. ఎక్కడకువెళ్లినా భారతసేనల సాహసకృత్యాలు ఉగ్గడింపబడుచున్నవని చెప్పారు.

ఒక పేపరు వర్తకునికి జరిమానా

లక్నో, మే 28:—

అక్రమంగా అధిక లాభమును బడసెనను ఆరోపణపై ఒక పేపరు వర్తకునికి స్థానిక మేజిస్ట్రేటు పెయ్యి రూపాయల జరిమానా ప్రత్యామ్నాయంగా 6 నెలల కఠిన శిక్ష విధించెను.

ముద్దాయి 10 రీముల కాగితము సుకంట్రోలుధర రూ 120 కి బదులుగా రు 375 లకు అమ్మెనని నేర మారోపింపబడెను.

బీహారులో మంత్రివర్గ స్థాపన

సాగడం అసంభవమని రాష్ట్రలీగు అధ్యక్షుని ప్రకటన

పాట్నా, మే 28:—

బీహారు రాష్ట్ర ముస్లింలీగు అధ్యక్షుడున్నూ, శాసనసభలో ప్రతిపక్ష నాయకుడునూఅగు ఖా బ. ఎస్. ఎం. ఇస్మయిల్ గారు ఈక్రింది ప్రకటన గావిస్తున్నారు:—

నేనూ గారు అనజ్ఞపంపినదాని మేము ఎల్లాంటి మంత్రివర్గంలోగాని చేరలేము అ. భా. సంస్థ కార్యక్రమాన్ననుసరించే నడుస్తాం. మా సిద్ధాంతాలకు విరుద్ధంగాని వాళ్లతో మంత్రివర్గ సమ్మేళనాలగూర్చి మేము చర్చించటం సరాజం.

అయితే చాలమంది కాంగ్రెసువారు జైలులో ఉండటం శోచనీయం. ప్రతిపక్ష సభ్యులంతా ఏకమైన 152 సభ్యులు గల శాసనసభలో 45 మాత్రమే మీ సంఖ్య అయినపుడు ఏదోమాయ జరిగితే తప్ప సుస్థిరప్రభుత్వాన్ని ఎలా సాగించగలరూ?

సింహ, పరిహార్దు, బిస్సా రాష్ట్రాలస్థితి వేరు. బీహారుకు అసామ్యం పరిపడదు బీహారుకున్న ప్రతిపక్ష సంఖ్యాస్థాన హెచ్చైనదు. పి. లో విఫలప్రయత్నాలు చెయ్యటంకన్న ఊరుకోవటం ఉత్తమం అనుకున్నారు. ఇల్లాంటి యత్నాలకు ఎవరు సాహసిస్తున్నారో నాకు తర్కలేకుండా ఉంది. మాపార్టీవారి సమ్మతి లేకుండా ఏపనైనా చేస్తే సభలోనూ బయట చాల ప్రతిఘటన ఉంటుందని హెచ్చరిస్తున్నాను.

రెడ్‌క్రాస్ నిధి వసూళ్లు

లాహోరు, మే 28:—

రెడ్ క్రాసు నిధి ప్రత్యేక వసూళ్ల వారములో పంజాబు రాష్ట్రములో దాదాపు లక్ష రూపాయలు వసూలయ్యెను.

లక్నో, మే 28:—

రెడ్ క్రాసు నిధికి సంయుక్త రాష్ట్రమున రూ 3417127-11-11 వసూలైనది.

బీహారులో స్టాండర్డు గుడ్డ అమ్మకం

పాట్నా, మే 28:—

బీహారు ముఖ్య మార్కెట్లయందు త్వరలో కొన్ని రకాల స్టాండర్డు గుడ్డ ప్రభుత్వము నిర్ణయించిన ధరలకు అమ్మబడునని ప్రభుత్వ ప్రకటన వెలువుచున్నది. ఒక వ్యక్తికి 10 గజాల కంటె ఎక్కువ గుడ్డ యివ్వబడదు.

సరకు రవాణాల నిషేధం

నాగపూరు, మే 28:—

కలప, ప్రత్తివిత్తులు గోదుమలు, బియ్యము, రాగులు, శెనగలు మున్నగు పదార్థములు లైసెన్సులేక రాష్ట్రంలోగాని రాష్ట్రం వెలుపలకు గాని రవాణా చేయరాదని మధ్యరాష్ట్రం ప్రభుత్వం నిషేధించియున్నది.

పంజాబు అసెంబ్లీ ఎన్నిక

లాహోరు, మే 28:—

పబ్లికు వర్కుసుమంత్రియయి, లీగు అభ్యర్థియగు సర్దార్ షౌకత్ హయత్ ఖాన్ గారు పంజాబు అసెంబ్లీకి ఉత్తర అటాక్ డివిజనునుండి 3176 అధిక సంఖ్య ఓట్లతో ఎన్నుకోబడిరి.

లాహోరు ధాన్యవర్తక సంఘం

లాహోర్, మే 28:—

ఫార్వర్డు కాంట్రాక్టులు నిషేధించినప్పటినుంచి లాహోరు ధాన్యవర్తకసంఘం జూన్ వ్యాపారాలు రు. 23/3 (మణుకుకు) జులై పాతపంట రూ. 24/3 రేటు నిశ్చయించారు.

పంజాబు వార్తాపత్రికల వర్కర్ల సంఘం

లాహోరు, మే 28:—

పంజాబు వార్తాపత్రికల వర్కర్ల సంఘమను పేర నొకసంఘం యీవారం ప్రభాత్ పత్రిక మేనేజింగు యజమాని పండిత దుర్గాప్రసాద్ గారి అధ్యక్షతను జరిగిన సభలో స్థాపింపబడెను.

దక్షిణాఫ్రికా భారతీయకాంగ్రెసు మహాసభ

జొహాన్సుబర్గు, మే 28:—

1943 జూనునెల 26, 27 తేదీలలో దక్షిణాఫ్రికాలోని జొహాన్సుబర్గు నగరంలో దక్షిణాఫ్రికా భారతీయకాంగ్రెసు మహాసభ జరుగుతుంది.

అ. భా. ముస్లిములీగు దిఫెన్సుకమిటీ

న్యూఢిల్లీ, మే 28:—

అ. భా. ముస్లిములీగు, సెంట్రలు సివిలు డిఫెన్సు కమిటి నవాబ్ మహమ్మదుఇస్మాయిల్ ఖానుగారి నాయకత్వమున బెంగాలు ఆసాములలో జూను మొదటి వారములో పర్యటన చేయును.

స్పెషలు కోర్టుల ఆర్డినెన్సు

రివ్యూకు అప్పీలుకంగల తేడా

ఫెడరలుకోర్టులో వాదాలు

ఢిల్లీ, మే 28:—

1943 స్పెషలుకోర్టు ఆర్డినెన్సులో కొన్నిభాగాలు చట్టవిరుద్ధంగా వున్నాయి గనుక అది చెల్లదని యిటీవల కలకత్తా హైకోర్టువారు తీర్పు చెప్పారు. బెంగాలు దొరతనంవారు దీనిమీద ఫెడరలుకోర్టులో అపీలు చేశారు. అపీలు విచారణ ఈవారమల్లీ జరిగింది. బెంగాలు దొరతనంవారి పక్షమున ఫెడరలుకోర్టులో ఎస్. ఎన్. బెనర్జీగారు వాదించారు.

రివ్యూ-అప్పీలు

ప్రధాన న్యా॥ సర్ మాధురుల్లాగారు: మా యూలు అపీలుకున్ను యీ ఆర్డినెన్సుక్రింద చేయబడడానికి వుద్దేశించబడిన రివ్యూకున్ను యేమైనా భేదం వుందా? అని ప్రశ్నించిరి.

ఉ:-బెనర్జీ గారు: భేదంవుంది. రివ్యూలో అవకాశాలు చాలాతక్కువగానే వుంటాయి.

న్యా:-భేదం వుంది సరే. అయితే ఆభేదం యేమిటో యెవరికీకూడా తెలియదన్న మాటేగా?

బె: అతి శీఘ్రకాలంలోనే న్యాయస్థానములో తీర్పులు చెప్పబడుతేమో యిటువంటి ఆర్డినెన్సులను (ఎమర్జెన్సీ మేజరు) చెయ్యడంలో ముఖ్యోద్దేశం.

న్యా॥:—న్యాయాధిపతి తన యెదుట నున్న తాగితాలనుచూసి తీర్పు చెప్పవలెనుగానిసాక్షులను పిలవనవసరంలేదన్నమాటే ఏమంటే సాక్షులను పిలువవలసిన బాధ్యత న్యాయాధిపతికి యెక్కడవుంది

బె—ఈఆర్డినెన్సులో సమానమైనినిబంధనలను బ్రిటను దొరతనంవారు కూడా చేశారు. వాటిలోని అంశాల నేలాసుకొని యిండియాకు అన్వయించేరీతిగా రాజప్రతినిధి యీ ఆర్డినెన్సును చేశాడు ఇంగ్లాండులో అపీళ్ళన ముద్దాలు విచారణచేస్తారు. ఇండియాలో వకీళ్లే విచారణచేస్తారు. ఇంగ్లాండులో పద్ధతే చాలాసదుపాయకరంగా వుంది

న్యా॥ రా॥ గారు:-పార్టీ కోరినా కోరకపోయినా కూడా రివ్యూ జరుగుతుంది. కనక యీ దృష్టిలో రివ్యూ విపులమే అవుతుంది.

బె:-ఈ ఆర్డినెన్సుప్రకారం రివ్యూ చేసేవారు కేసునంతాకూడా సాకల్యంగా అవగాహన చేసుకొని వక నిర్ణయం చెయ్యవలెను. దానికి అధికారంవుంటుంది. పార్టీ కోరినా కోరకపోయినా యీ కేసును అపీలుకోర్టువారు పూర్తిగా పునర్విచారణ చేస్తారు గనక దీనివల్ల పార్టీకికూడా చాలా గొప్ప హక్కులు కలుగుతాయి.

న్యా॥ జా॥ గారు:-ఇటువంటి కేసులను రివ్యూచేయడానికి హైకోర్టు జడ్జీలలో వకరిని ప్రత్యేకంగా నియమించడానికి యీ ఆర్డినెన్సు ప్రకారం రాష్ట్రీయ దొరతనమునకు అధికారం కలుగుతుంది. అయినప్పటికి హైకోర్టు జడ్జికూడా తానొక సామాన్య వ్యక్తిగానే విచారణచేయవలెనుగాని హైకోర్టు జడ్జిగా విచారణ చేయగూడదు. పంజాబులో సైనికశాసనం అమలులోవున్నరోజులలో సైనిక న్యాయస్థానాలలో చాలకేసులలో నేను విచారణ చేశాను. నాకు చాలా అనుభవం వుంది. పార్టీకి అన్యాయం జరగకుండా వుండడానికి యీ ఆర్డినెన్సులో రక్షణ లేమైనా వున్నాయా? రివ్యూచేసే జడ్జికి సిపలుగా యియ్యబడిన అధికారాలెటువంటివి?

సి. ఆర్. సి. సి ఎప్పుడు రద్దు అవుతుంది

బె:—గవర్నరుజనరలు యీ ఆర్డినెన్సును రద్దుచేసినట్టయితే యిటువంటి స్పెషలు కోర్టులను యేర్పరచడానికి రాష్ట్రీయ ప్రభుత్వాలకు అధికారంవుండదు. ఈ అధికారం ప్రభుత్వోద్యోగులలో (ఆఫీసరులు) కొందరికి కూడా యిప్పుడు వుంది. దీనిని రద్దుచేస్తే యీ అధికారం యీ ఆఫీసరులకు కూడా వుండదు. ఆర్డినెన్సు కోర్టులలో పార్టీలకుండే హక్కులు యీ ఆర్డినెన్సువల్లనే తొలగిపోగూయి. ఇందు నిమిత్తమే క్రిమినలు ప్రొసీజరుకోడును యీ ఆర్డినెన్సు రద్దుచేసింది.

ప్రధాన న్యాయమూర్తి:- ఏసందర్భంలో క్రి. ప్రొ. కోడును యీ ఆర్డినెన్సు రద్దుచేసిందో చెప్పగలరా?

బె:- మొదటి పేజీలో రద్దుచెయ్యలేదు. అపుడు గవర్నరుజనరలు అవసరత (ఎమర్జెన్సీ) వున్నదని నిర్ధారణచేస్తాడు. దీనిని అమలులో పెట్టవలెనని రాష్ట్రీయకొరతనం వారు నిశ్చయించిన వెంటనే అన్నిప్రాంతాలలో స్పెషలుకోర్టులను యేర్పరచడానికి రాష్ట్రీయ దొరతనానికి అధికారం లభిస్తుంది. ఈ కోర్టులలో విచారణజరిగేప్పుడు యీ ఆర్డినెన్సులు క్రిమినలు ప్రొసీజరు కోడులు పద్ధతిని పూర్తిగా రద్దు చేస్తాయి. స్పెషలు జడ్జికి అధికారం యివ్వడంతోటే క్రి. ప్రొ. కోడుయొక్క అధికారం తొలగిపోతుంది.

బెనర్జీగారు రేపు మళ్లీ ఫెడరలు కోర్టులో వాదిస్తారు.

రాజప్రతినిధి క్రొత్త ఆర్డినెన్సు

ఫెడరలుకోర్టులో అప్పీలు

ఢిల్లీ, మే 28:—

సూర్యప్రకాశు సింగుగారిని దే. ర. చట్టం 26 వ నిబంధనకింద నిర్బంధించారు. ఈ నిబంధన సరియైనదికాదు అని సింగుగారి న్యాయవాది అలహాబాదు హైకోర్టులో పిటిషను పెట్టారు. హైకోర్టువారి పిటిషనును తిరస్కరించాయి అందువల్ల సింగుగారి న్యాయవాది యీవారాళ ఫెడరలుకోర్టులో అపీలు చేశారు, 26 నిబంధనను సక్రమమైనదిగా రాజప్రతినిధి గావించిన క్రొత్త ఆర్డినెన్సుపై అప్పీలులో ఆక్షేపింపబడినది.

అల్లాభక్షు హత్యోదంతం

సింధు మంత్రి వ్యక్తపరచిన

కరాచీ, మే 28:—

సింధు హోంశాఖామంత్రి గజ్దార్ గారిల్లా ప్రకటిస్తున్నారు:—

"అల్లాభక్షుగారి హత్యను గూర్చి కొన్ని పత్రికలు ఇష్టంవచ్చినట్లు బాధ్యతలేకుండా వ్రాశేస్తున్నయ్ పామిని, సీతాల్దాస్ గారి హత్య కారణాలుగూడా అరయప్రయత్నించాం అల్లాభక్షుగారి హత్యసందర్భంలో పోలీసులు హంతకుల వెన్నంటియే పోయిరిగాని వారు పట్టుబడలేదు. ఇంకా పోలీసులు చేతనైనంత చేస్తున్నారు. ఎంత బలమైన రక్షకదళమున్న దేశాల్లోనైనా ప్రతి హత్యలోనూ హంతకులు కారణాలు పట్టుబడుతాయనే మాట నిట్టి మాట.

పైగా మేం అధికారం కంటకరహితంగా చలాయించటానికి కాంగ్రెసువారిని కారాగారాల కెరచేస్తున్నామని అంటున్నారు. అల్లాభక్షుగారి హత్యాంశంలోనే అల్లాంటివి జరిగినవి. పైగా మేము విడుదల చెయ్యటానికి ప్రయత్నిస్తుంటే ఇల్లాంటి ఆరోపణలు అన్యాయం అనటంకన్న వేరేం చెప్పాలి.

ఇండియాప్రభుత్వం యుద్ధశాఖ కార్యాలయ భవనంలో అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ, మే 28:—

డిల్‌హౌసీ రోడునందు ఇండియా ప్రభుత్వ యుద్ధశాఖ కార్యాలయ భవనంలో ఈవారాళ మధ్యాహ్నం అగ్నిప్రమాదం జరిగి ఆఫీసు 8 కార్యాలయాలు చెదిలీలు కుర్చీలు మున్నగు యితర సామానులతో 5 గదులు పూర్తిగా కాలిపోయెను. ఫైర్ ఇంజనులు రెండు గంటలసేపు పనిచేసి మంటలను ఆర్పెను. సుమారు 1 లక్ష రూపాయలకుపైనష్టమైయుండునని అంచనా వేయబడుచున్నది అగ్నిప్రమాదానికి కారణం తెలియలేదు.

అహమదాబాదులో బాంబుప్రేలుడు

అహమదాబాదు, మే 28:—

అహమదాబాదులో అర్టిలీయా పోలీసు స్టేషనువద్ద యీ వారాళ సాయంకాలం ఒక బాంబు పేలింది. అక్కడవున్న వారిలో ముగ్గురికి గాయాలు తగిలాయి, వారిని ఆసుపత్రికి పంపారు. మరివక అపాయకరమైన బాంబుకూడా అక్కడనే కనపడ్డది. అది పేలలేదు. దానిని పోలీసువారు భద్రంగా తీసుకొనిపోయారు.

సరిహద్దురాష్ట్రంలో సెక్యూరిటీఖైదీల విడుదల

పెషావరు, మే 28:—

దే. ర. చట్టంక్రింద సరిహద్దురాష్ట్రంలోని చెరసాలలో సెక్యూరిటీ ఖైదీలుగా వుంచబడిన వారినందరిని రాష్ట్రీయ దొరతనంవారు క్రమంగా వదిలిపెడుతున్నారు. రాష్ట్రీయ కాంగ్రెసుసంఘ కార్యదర్శి అబ్దుల్ కాయంఖాను స్వాతీ, రాష్ట్రీయ కాంగ్రెసుసంఘసభ్యుడు శివరాం, తాజ్జిమను సరుహదు పత్రిక సంపాదకుడు అమీరుఅలం అవను గార్లను ముగ్గురిని యీవారాళ వదిలేశారు.

"లివరైట్"
పిల్లల కడుపులో బల్లవ్యాధికి

టి. సి. యస్. గోల్డ్ మెటల్ సినిలోలకులు

జత 1 కి రు. 3/- 12 జతలవరకు వి. పి. ఖర్చు 10 అ.
టి. సి. నాగలింగప్ప అండ్ కంపెని,
280, వాల్‌టాక్సురోడ్డు, పార్కుటౌన్, మదరాసు.
ఏజంట్లు:— శ్రీ వి. యస్. తిమ్మప్పశెట్టిగారు, గోపురాలి బిల్డింగ్సు, బెజవాడ.

RANIPEN
RANIPEN
KALES SALES ASSOCIATION
FORT BOMBAY

కామాగ్నిరసాయనం
మాత్రముతో పోయెడి శుక్లమును నిలిపి పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తశుద్ధి, కండపుష్టి, నరములబిగి, వీర్యవృద్ధి, రతిదారుఢ్యము కలిగించును. సీసా 1-కి రు 3/-పోస్టేజితో. పి. ఆర్. మెడికల్ హాల్, రామచంద్రపురం తూ॥గో॥

ఆయుర్వేదభూషణ పండిత నోరి రామశాస్త్రులవారి
క్షీరవర్ధని
తల్లిపాలను వృద్ధిచేయును
ఆయుర్వేద నిలయం — బెజవాడ.

సరస్వతీ పాకెట్ డిక్షనరి
బజారులో నున్న ఈ మాదిరి నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగర్థములు వివరముగా వ్రాయబడినవి. ఇది చేతనున్నవారికి సాధారణముగా పెద్ద నిఘంటువుల అక్కర ఉండదు. హైస్కూళ్లలో చదువు బాలబాలికలకు, ప్రైవేటుగా ఇంగ్లీషు నేర్చుకొనువారికి, ట్యూటర్లకు, మిసల ఉపయోగకరము. పాకెట్టు సైజు. స్లేజుకాగితాలు. 655 పేజీలు. గిల్టుకాలికో. వెల రు 1-8-0.
వివరములకు:—సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, అని వ్రాసేది.

కలరు కుంకము
సరస్వతి:— లక్ష్మమ్మగారూ! ఎప్పుడు కేవి ఖరీ నేను మీమొహంలో కనిపిస్తున్నదే! ఏమిటక్కా అది.
లక్ష్మమ్మ —భానక్కా! ఏమంటావే! మొన్న కూడా యింటావన చెన్నపట్నం వెళ్లారుగదూ! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారికొట్లో కలర్ కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంతేగదే అక్కా!
సరస్వతి:—ఆ అడ్రసు నాకుకూడ చెప్పుమా చెప్పించుకుంటాను.
లక్ష్మమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు
144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

సురాజమల్స్
వజ్రములు
నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎస్‌ప్లనేడ్, - - మద్రాసు.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.